


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 14-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 55 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# అనంత లోకాలకేగారు

**ప్రభుత్వ లాంఛనాలతో అంతిమక్రియలు**

**తరలి వచ్చిన నాయకులు!**

**నేనున్నాను.. కుటుంబ సభ్యులకు ప్రధాని ధైర్యం**

**సన్నిహితుడు దూరమయ్యాడని పలువురి సంతాపం**

బెంగళూరు: ప్రజల సమస్యల పరిష్కారం కోసం 30 ఏళ్లుగా నిరంతరం శ్రమించిన కేంద్ర మంత్రి అనంత్ కుమార్‌ను ప్రజలు ఎప్పటికి మరిచిపోరని, ఆయన లేరని నమ్మలేకపోతున్నానని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇంత కాలం తనతో పాటు దేశ అభివృద్ధి కోసం శ్రమించిన అనంత్ కుమార్ లేనిలోటు ఎప్పటికీ తీరదని ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. తాను మీకు అండగా ఉన్నానని, ధైర్యంగా ఉండాలని అనంత్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రధాని నరేంద్ర మోడీ ఓదార్చారు.

**ప్రత్యేక విమానం**

సోమవారం రాత్రి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ బెంగళూరులోని హెచ్‌ఏఎల్ విమానాశ్రయం చేరుకున్నారు. కర్ణాటక గవర్నర్ వాజుబాయ్ వాలా, ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రధాని నరేంద్ర మోడీని హెచ్‌ఏఎల్ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా నిరాండంబరంగా కలిశారు





**విషాదంలో ప్రధాని**

ప్రధాని నరేంద్ర మోడీ బసవనగుడిలోని అనంత్ కుమార్ ఇంటికి రోడ్డు మార్గంలో చేరుకున్నారు. ఆ సందర్భంలో నాయకులు, ప్రజలు అనంతకుమార్ ఇంటిలోకి ప్రవేశించకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రాక సందర్భంగా అనంత్ కుమార్ ఇంటి దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ విషాదంతో అనంత్ కుమార్ ఇంటిలోకి వెళ్లారు.

**సన్నిహితుడు దూరం అయ్యారు**

తన మంత్రి వర్గంలో ఎంతో చురుకుగా పని చేసిన అనంత్ కుమార్ దూరం అయ్యారని ప్రధాని నరేంద్ర మోడీ విషాదం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అనంత్ కుమార్ పార్థీవదేహం వద్ద పుష్పగుచ్చం పెట్టి ఆయనకు అంతిమ నివాళులు అర్పించారు. గవర్నర్ వాజుబాయ్ వాలా, మాజీ ముఖ్యమంత్రి బీఎస్. యడ్యూరప్ప తదితరులు అనంత్ కుమార్ కు నివాళులు అర్పించారు.

**కుటుంబ సభ్యులకు హామీ**

కేంద్ర మంత్రి అనంత్ కుమార్ కుటుంబ సభ్యులతో ఓ గదిలో ప్రత్యేకంగా సమావేశం అయిన ప్రధాని నరేంద్ర మోడీ వారిని ఓదార్చారు. అన్ని విషయాలు తాను చూసుకుంటానని ధైర్యంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ అనంత్ కుమార్ సతీమణి తేజస్విని, వారి ఇద్దరు కుమార్తెలను, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

దాదాపు 10 నిమిషాల పాటు అనంత్ కుమార్ కుటుంబ

తరువాయి 2లో..

రాష్ట్రానికి అన్యాయం చేసిందనే కేంద్రంతో

# తెగతెంపులు

**ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశం .. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**



విజయవాడ: రాష్ట్రానికి సహాయ నిరాకరణ చేసినందునే కేంద్రంతో తెగదెంపులు చేసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానం వేదికగా నిర్వహించిన ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. కష్టపడి పనిచేసే ఆశా కార్యకర్తలు రూ.8,600 వరకు సంపాందిచుకోవచ్చని చెప్పారు. రాష్ట్రం నలుమూలలా ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ఆశాలను సీఎం అభినం దించారు. గౌరవ వేతనాన్ని కేవలం రూ. 6వేలకు పరిమితం చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆశాలు అండగా ఉంటే.. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆశాలను ఆదుకునేందుకే

తరువాయి 2లో..

# కాంగ్రెస్‌కు గట్టి షాక్!

- **తెదేపా, కాంగ్రెస్ మిలాఖత్‌తో ఖంగుతున్న నేతలు**
- **వైఎస్సార్ సీపీలో చేరిన రామచంద్రయ్య**

విజయనగరం: వైఎస్సార్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బద్ధ శత్రువులైన టీడీపీ, కాంగ్రెస్‌ల కలయికతో మనస్తాపానికి లోనైనా ఇరు పార్టీల నేతలు కొందరు ఇప్పటికే వారి పార్టీలను వీడుతున్న సంగతి తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సి రామ చంద్రయ్య ఆ పార్టీకి గుడ్ బై చెప్పి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాలో ప్రజాసంకల్పయాత్రలో ఉన్న వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన రామచంద్రయ్య.. వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. రామచంద్రయ్యకు కండువా కప్పిన వైఎస్ జగన్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. రామచంద్రయ్యతో పాటు

తరువాయి 2లో..



## జగన్‌పై దాడి కేసు.. చంద్రబాబుకు హైకోర్టు నోటీసులు


**తెలుగు రాష్ట్రాల డీజీపీలకూ హైకోర్టు నోటీసులు**

అమరావతిః ఏపీ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై దాడి కేసుపై హైకోర్టులో విచారణ జరిగింది. వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. ఏపీ సీఎం చంద్రబాబుతో సహా 8మందికి నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో ఈ కేసుపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సీఎంతో పాటూ ఏపీ డీజీపీ, తెలంగాణ డీజీపీలకు కూడా నోటీసులు ఇచ్చారు. అలాగే విశాఖ ఎయిర్‌పోర్టులో భద్రతా లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. కేసుకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో అందించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసును రెండు వారాలకు వాయిదా వేసింది.

మరోవైపు దాడి కేసులో వైఎస్ జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా మంగళవారం విచారణ జరిగింది. సిట్ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఏసీపీ బీవీఎస్ నాగేశ్వరరావు కేసు వివరాలను సీల్డ్‌కవర్‌లో కోర్టుకు అందజేశారు. అనంతరం ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. ఈ సందర్భంలో సీసీ టీవీ ఫుటేజ్ వివరాలను

## తీవ్ర తుపానుగా మారనున్న గజ

**15 మధ్యాహ్నం తీరం దాటే అవకాశం**



విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న గజ తుపాను మరింత బలపడుతోంది. ఇది మరో 12 గంటల్లో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పశ్చిమ వాయువ్య దిశగా గంటకు 7 కి.మీ.ల వేగంతో కడలూరు వైపు పయనిస్తోంది. 15 తేదీ మధ్యాహ్నం నాటికి గజ తమిళనాడులోని పంబన్-కడలూరు మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

గజ తీవ్ర తుపానుగా బలపడినప్పటికీ తీరం దాటే సమయానికి బలహీనపడి తుపానుగానే తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 70-90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాతో

తరువాయి 2లో..

తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం అభివృద్ధికి

# సీఎంఆర్ అధినేత ఎంవీఆర్ ఆర్థిక వితరణ

**ప్రకటించిన రూ. 7 లక్షల విరాళం**

**ప్లాస్టిక్ నివారణకు, ప్రసాదాల పంపిణీకి క్లాత్ బ్యాగ్‌ల పంపిణీ**

తిరుపతిః స్థానిక తాతయ్యగుంట గంగమ్మ దేవస్థాన అభివృద్ధి పనులకు, విద్యుత్ రీవైరింగ్ పనులకు సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకట రమణ రూ. 7 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించినట్లు గంగమ్మదేవస్థాన చైర్మన్ ఆర్‌సి మునికృష్ణ, కార్యనిర్వహణాధికారి పి. సుబ్రహ్మణ్యం తెలిపారు. తిరుపతిలోగల తాతయ్యగుంట గంగమ్మ దేవస్థాన దర్శనానికి మావూరి వెంకట రమణ వెళ్లినపుడు ఆలయ సిబ్బంది అభ్యర్థన మేరకు తాను ఈ సొమ్మును విరాళంగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా తిరుపతి నగరంలో తమవంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడమే ధ్యేయంగా గంగమ్మతల్లి దేవస్థానం తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేసేందుకు పది వేల క్లాత్ బ్యాగ్‌లను ఉచితంగా సమకూర్చడం జరిగిందన్నారు.

తరువాయి 2లో..





## రాష్ట్రంలో యూనివర్సిటీల ఫేస్ లిఫ్టింగ్‌కు తొలి అడుగు

విశాఖపట్నం: రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల ఫేస్ లిఫ్టింగ్‌కు తొలి అడుగు పడింది. జాతీయ స్థాయిలో 100 లోపు ర్యాంకుల్లో రాష్ట్ర యూనివర్సిటీలను నిలిపేలా సహకరించే అంతర్జాతీయ ఏజెన్సీని నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర మానవ అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి అధికారులు మరియు అంతర్జాతీయ కన్సల్టెన్సీ

తరువాయి 2లో..



# స్వచ్ఛసర్వేక్షణ్ 2019 నిబంధనల అమలుపై అవగాహన పెంపొందించుకోవాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి - అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా పర్యవేక్షణ - స్వచ్ఛత ర్యాంక్ కోసం అంకితభావంతో కృషి - ఉత్తరాంధ్ర మున్సిపాలిటీలకు అవగాహన సదస్సు



విశాఖపట్నం : విశాఖపట్నం రీజియన్‌కు చెందిన అందరు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది స్వచ్ఛసర్వేక్షణ్ 2019 నిబంధనల అమలుపై అవగాహన పెంపొందించుకోవాలని జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ కమిషనర్లు, జోనల్‌కమిషనర్లు ఏ.యం.ఓ.హెచ్‌లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ - స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ మున్సిపాలిటీలుగా రూపొందించుకోవలసిన బాధ్యత అందరిపైన ఉందని గుర్తు చేశారు.

స్వచ్ఛసర్వేక్షణ్ 2019 ని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. స్వచ్ఛత ర్యాంక్ సాధన కోసం అంకితభావంతో నిబంధనలు పాటించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు సిబ్బంది స్వచ్ఛత పై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో స్వచ్ఛసర్వేక్షణ్ నిబంధనలు 2019 పై ఉదయ్‌సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. మున్సిపల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు యస్.యస్.వర్మ, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌లు పలు సూచనలు చేశారు.

అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# భీమిలీలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీభరత్



విశాఖపట్నం : భీమిలిలో కె.నగరపాలెం,మంగమారిపేట నుందు మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి గారి మనవడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా స్వర్గీయ డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తిగారు ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని,ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు.ఉచిత వైద్య శిభిరంను శ్రీభరత్ దగ్గరుండి పర్యావేక్షించి వారి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకోవడం, వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు.తాతగారు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చపడతామని తెలయజేసారు.ఈ శిభిరంలో కంటి పరీక్షలు, మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. మంగమారిపేటలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం జ్వరంతో, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 250 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 220 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు,సనపల పాండు తదితరులు పాల్గొన్నారు.

## జీవిఎంసీ స్థలాన్ని కాపాడిన ఘనత జనసేనదే



అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో కొణతాల వారి వీధిలో సర్వే నెంబరు 497 లో గల సుమారు 16 సెంట్ల మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడి జనసేన పార్టీ మరొక విజయం సాధించిందని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం అన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఆక్రమణలో ఉన్న స్థలాన్ని రక్షించాలని అక్కడి ప్రజలు కోరిన మేరకు కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంతంలో పర్యటించారు. వెంటనే స్థలాన్ని రక్షించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన జివిఎంసి అధికారులు అక్కడ ఉన్నది ప్రభుత్వ భూమి అని తెలియజేస్తూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దాంతో స్థానికులు సీతారాం కృషి పట్ల సర్వత్రా అభినందనలు తెలిపారు. ఇదిలావుండగా మంగళవారం మరోసారి ఆ స్థలాన్ని సందర్శించిన ఆయన జీవీఎంసి కమిషనర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే వెంటనే 8 అడుగుల విస్తీర్ణంతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీతారాం కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, దాడి బుజ్జి, సురభి హరీష్, ఐ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు జీతాలు చెల్లించకపోతే మరో ఉద్యమం

*ప్రభుత్వానికి జనసేన సీతారాం హెచ్చరిక*



అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించకపోతే మరో ఉద్యమం తప్పదని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హెచ్చరించారు. మంగళవారం ఆయన సుగర్ ఫ్యాక్టరీని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. నిధులు మంజూరై ఇన్ని రోజులు అవుతున్నా ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నిధుల మంజూరు జనసేన విజయమని, దానిని స్థానిక పాలకులు నీరుగారిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో ఆధునీకరించడంతో పాటు కార్మికులకు కూడా ప్రతి విషయంలోనూ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఆత్మ ఛైర్మన్ విజయబాబు**



యలమంచిలి : ప్రధాన మంత్రి కృషిసించాయి యేజన క్రింద యలమంచిలి మండల పరిషత్ కార్యలయంలో అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భరత లక్ష్మి చేరుకు సాగులో నూతన రకాల సాగు నీటి యాజమాన్య పద్ధతులు పై డ్రిప్ ఇరిగేషన్ బడ్ చిప్ పద్దతిలో చేరుకు సాగు సమగ్ర సస్యరక్షణపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. చేరుకు పంటపై రైతులు అడిగిన ప్రశ్నలకు భరత లక్ష్మి సమాధానాలు ఇచ్చారు. ఆత్మ ఛైర్మన్ విజయబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ ఏడిఏ మాలకొండ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల పరికరాలును రైతు సేవా యాప్‌ను. రాయితీ మీద డ్రిప్ పైపులు వంటి రాయితీను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ భవాని మాట్లాడుతూ వరి చేరుకు పంటలను ఆశించిన చీడపీడలు నివారణకు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణ శాస్త్రవేత్త డాక్టర్ మాదవ్ మాట్లాడుతూ వరి పంట నాట్లు పెట్టిడం నండి వరిపంట నూర్చే వరకు అన్ని రకాల పరికారాలు చేరుకు నాటుడానికి చేరుకు. తోక్కలు వలడానికి అన్ని రకాల పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రైతులకు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.డి.ఓ. సందీప్, ఏఓ స్వప్న, ఏఈ దేవుడు, ఈశ్వర్, ఎమ్.పి.ఈ.ఓ అరుణ, ప్రసాద, నాలుగు మండలాల రైతులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అనంత లోకాలకేగారు

సభ్యులతో ప్రధాని నరేంద్ర మోడీ చర్చించారు.

*మౌనంగా మోడీ*

అనంత్ కుమార్ ఇంటి దగ్గరకు వచ్చి వెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీ చాలసేపు మౌనంగానే ఉన్నారు. బీజేపీ సీనియర్ నాయకులతో సహ ఎవ్వరితో ప్రధాని మోడీ ఎక్కువగా మాట్లాడలేదు. అనంతకుమార్ కుటుంబ సభ్యులతో మాత్రమే ప్రధాని మోడీ ఎక్కవు సేపు మాట్లాడారు. గవర్నర్ వాజుబాయ్ వాలా, ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామితో ప్రధాని నరేంద్ర మోడీ మర్యాదపూర్వకంగా మాట్లాడారు. అనంతరం ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ వెళ్లిపోయారు.

మాజీ ఉప ప్రధాని ఎల్.కే. అద్వాణి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, సదానందగౌడ, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, హర్షవర్ధన్, పీయుష్ గోయల్, కర్ణాటక మాజీ మంత్రి బీఎస్. యడ్యూరప్ప, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అనంత్ కుమార్ కు నివాళులు అర్పించారు.

కర్ణాటక ప్రభుత్వం తరపున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంత్రి డీకే. శివకుమార్, కేపీసీసీ అధ్యక్షుడు దినేష్ గుండూరావ్ తదితరులు హాజరైనారు. బసవనగుడి నేషనల్ కాలేజ్ మైదానం నుంచి ఊరేగింపుగా చామరాజపేట హిందూ స్మశానవాటికకు అనంత్ కుమార్ పార్థీవదేహాన్ని తీసుకెళ్లారు.

అనంత్ కుమార్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండటం, కుమారులు లేకపోవడంతో అంత్యక్రియలు ఎవ్వరు చేస్తారు అని చర్చ జరిగింది. చివరికి అనంత్ కుమార్ సోదరుడు నందకుమార్ హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అనంత్ కుమార్ అంత్యక్రియలు జరిగాయి. అనంత్ కుమార్ అమర్‌రహే అంటూ ఆయన అభిమానులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## రాష్ట్రానికి అన్యాయం చేసిందనే కేంద్రంతో తెగతెంపులు

ఆదుకునేందుకు మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని సీఎం వివరించారు. నిబద్ధతతో పనిచేయడం ద్వారా క్షేత్రస్థాయిలో మాతాశిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అంతకుముందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

జాతి మనుగడ కోసం

భాజపాను చిత్తుగా ఓడించాలి

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయడంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చామని ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు చెప్పారు. దేశం నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే జాతీయ స్థాయిలో భాజపా వ్యతిరేక శక్తులతో కలిసి కూటమిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవ్వాల్సినవి ఇవ్వకపోగా.. దాడులతో వేధింపులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్న సీఎం.. సీబీఐ, ఆర్బీఐ వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను సైతం సంక్షోభంలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. తెలుగు జాతి మనుగడ కోసం భాజపాని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కాంగ్రెస్‌కు గట్టి షాక్!

అదే జిల్లాకు చెందిన రైల్వేకోడూరు నియోజకవర్గం టీడీపీ నాయకులు ఎన్ సుబ్బరాఘవరాజు కూడా వైఎస్సార్ సీపీలో చేరారు. రామచంద్రయ్య చేరికతో వైఎస్సార్ జిల్లాలో వైఎస్సార్ సీపీ మరింత బలపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

అనంతరం రామచంద్రయ్య మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు పెంచి పోషిస్తున్న అరాచక శక్తులను అంతమొందిచాల్సిన అవవసరం ఉందన్నారు. ఈ అక్రమాలను అరికట్టే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూని చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థను కూడా చంద్రబాబు నాయుడు నాశనం చేశాడని మండిపడ్డారు. ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే చంద్రబాబు నాయుడిని దూరం పెట్టాలని పిలుపునిచ్చారు. ఏ భావాలతో టీడీపీ పుట్టిందో అది ఇప్పుడు లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి రాజకీయం తెలియదని అన్నారు. తల్లి కాంగ్రెస్ కాళ్లు పట్టుకుని.. దేశంలో చక్రం తిప్పుతానని చంద్రబాబు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. చాలా మంది కాంగ్రెస్ నేతలు వైఎస్సార్ సీపీలో వస్తారని అన్నారు.

వైఎస్సార్ సీపీలోకి మాజీ మంత్రి

కడప జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి సి.రామచంద్రయ్య వైకాపాలో చేరారు. విజయనగరం జిల్లాలో ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగన్‌పై కత్తితో దాడి నేపథ్యంలో కాస్త విరామం తర్వాత మళ్లీ విజయనగరం జిల్లాలో జగన్ తన యాత్రను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జిల్లాలోని మక్కువ మండలం బగ్గువలసలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామచంద్రయ్యకు జగన్ కండువా కప్పి తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రామచంద్రయ్యతో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు.

## తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం అభివృద్ధికి సీఎంఆర్ అధినేత ఎంవీఆర్ ఆర్థిక వితరణ

మరియు గంగమ్మ తల్లి దేవస్థాన అభివృద్ధి కార్యక్రమాల కొరకు తమవంతుగా ఆర్థిక సహాయం చేస్తామని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూలు లింగమూర్తి, మావూరి శ్రీనివాసులు, ఎం. పెంచలయ్య, పాలక మండలి సభ్యులు ఎ. సూర్యనారాయణ రెడ్డి, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, గెంజి సుధాకర్ రెడ్డి, ఇ. దేవరాజ్ ఆచారి, పి. మంగమ్ మరియు అర్చకులు జిఎస్ మురళి స్వామి, జె. రామకృష్ణ స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూనివర్సిటీల ఫేస్ లిఫ్టింగ్‌కు తొలి అడుగు

ప్రతినిధులతో మంగళవారం గవర్నర్ బంగ్లాలో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ప్రస్తుతం విద్యా రంగంలో ఉన్న పోటీకు అనుగుణంగా రాష్ట్రంలోని యూనివర్సిటీలలో అమలు చేయాల్సిన సంస్కరణలపై చర్చించారు. అందుకు తగ్గట్టుగా కన్సల్టెన్సీ ఏవిధంగా సహకరిస్తుందో అడిగి తెలుసుకున్నారు. క్యూఎస్, టైం, ఎం ఐ ఆర్ ఎఫ్ తదితర అంశాల్లో ముందుండేందుకు అవసరమైన కరికులం తయారీ, ఫెకల్టీ, స్టూడెంట్స్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. సమగ్ర అంశాలతో నివేదికను రూపొందించి అంతర్జాతీయ కన్సల్టెన్సీ తో ఎంవోయూ చేసుకుని అంశంపై దృష్టి సారించాలని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్ను ఆదేశించారు.

అంతర్జాతీయ కన్సల్టెంట్ ఈ వై- పార్థెనన్ గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ ప్రతినిధి అమితాబ్ ఉప్త్రఅఅస్త్రుఖఅ మాట్లాడుతూ తమ ఏజెన్సీ వివిధ దేశాల్లో అమలు పరిచిన పలు ప్రాజెక్టులనుల విరాలను మంత్రి వివరించారు.

విద్య శాఖ స్పెషల్ సి ఎస్ ఆదిత్యనాథ్దాస్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ రామరాజు, వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు, ఆంధ్ర యూనివర్సిటీ విసి జి.నాగేశ్వరరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి లక్ష్మీ నారాయణ ,విద్య శాఖ కమిషనర్ తదితరులు ఈ సమావేశం పాల్గొన్నారు.

## తీవ్ర తుపానుగా మారనున్న గజ

పాటు ఉత్తర తమిళనాడులో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సముద్రంలో అలలు 2.5-5 మీటర్ల ఎత్తున ఎగసిపడే అవకాశం ఉందని ఇన్‌కాయిస్ సంస్థ వెల్లడించింది. దీంతో మత్స్యకారులెవరూ చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీచేసింది.

గజ తుపానుపై నెల్లూరు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీలైనంత ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## జగన్‌పై దాడి కేసు.. చంద్రబాబుకు హైకోర్టు నోటీసులు

ఏమయ్యాయని ధర్మాసనం అధికారులను ప్రశ్నించింది. గత మూడు నెలలుగా సీసీ టీవీ ఫుటేజ్ లేదని అధికారులు తెలపడంతో ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సీసీటీవీ పర్యవేక్షణ ఎవరి ఆధీనంలో ఉందనే విషయంపై సిట్ అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ భద్రతా లోపాలు క్షమించారానివని ధర్మాసనం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

## గోవాడ షుగర్స్‌లో అక్రమాలపై విచారణ జరిపించండి ...

చోడవరం : సహకార చక్కెర కర్మాగారలన్నింటిలో అగ్రపధాన నిలిచిన గోవాడ షుగర్స్‌లో అక్రమాలపై విచారణ జరిపించాల్సిందిగా మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్య ధర్మశ్రీలు డిమాండ్ చేసారు. చోడవరం నియోజకవర్గ వైసీపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల్లో లక్షలాది మంది కార్మికులు, కర్షకులకు జీవనోపాధి కల్పిస్తున్న గోవాడ షుగర్స్‌లో పాలకవర్గం ఏర్పడ్డాక అవినీతి టన్నుల కొద్దీ పేరుకుపోయిందన్నారు. మొలాసిస్ నిల్వ, పంచదార అమ్మకాలు, విడిభాగాల కొనుగోళ్లు తదితర విషయాల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం పాలకవర్గం, రాజకీయ నేతలతో కలసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయిల కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. అనంతరం మాడుగుల మాజీ ఎమ్మెల్యే, చోడవరం వైసీపి నియోజకవర్గ సమన్వయ కర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఫ్యాక్టరీ మహాజన సభలో స్దానిక ఎమ్మెల్యే ప్రకటించిన రూ.300లు ప్రోత్సాహకాన్ని చెల్లించాలన్నారు. గతేడాది చెరకు బకాయిలు, దసరా దీపావళి పండుగలకు చెల్లించాల్సిన బోనస్‌లు తక్షణం చెల్లించాలన్నారు. నిరంతరం ఫ్యాక్టరీ యాజమాన్యం చెబుతున్న కర్మాగారం నష్టాలపై సిబిసిఐడిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. దాదాపు మూడున్నర కోట్ల విలువ చేసే మొలాసిస్ పక్కదారి పట్టిందన్నారు.

# హామీలు నెరవేర్చని ప్రధాని

కోయంబత్తూరు : ప్రధాని నరేంద్ర మోదీపై గుజరాత్ స్వతంత్ర శాసనసభ్యుడు, దళిత సామాజిక కార్యకర్త జిగ్నేష్ మేవాని ధ్వజమెత్తారు. 'సమూహ నీతి కట్చి' ఆధ్వర్యంలో తందై పెరియార్ పురస్కారాన్ని అందుకోవడానికి కోయంబత్తూరుకి వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.

ఈ పురస్కారం లభించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.

దేశంలో రెండు కోట్ల మంది యువతకి ప్రతి ఏడాది ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రధాని ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చలేదని ఆరోపించారు. యువతను నమ్మించి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

# యువరక్తంతో దక్షిణ వైసీపీ కళకళలు

● పార్టీ అభివృద్ధికి కృషిచేస్తాం..

● డాక్టరన్న సారథ్యంలో దక్షిణంలో వైఎస్ఆర్‌సీపీ రెపరెపలు



ద్వారకానగర్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీలో రోజురోజుకూ యువత చేరికలతో పార్టీ కళకళలాడుతోంది. వైఎస్ఆర్‌సీపీపై మక్కువ ఉన్న గత కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న యువత జగన్ ఆశయ సాధనకు ఆసక్తులై నేడు వైఎస్ఆర్‌సీపీలో చేరేందుకు దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి సారథ్యంలో ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ మారోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 24వ వార్డు నుండి సుమారు 150 మంది యువకులు స్వచ్ఛందంగా డాక్టర్ పీవీఆర్ సమక్షంలో వైసీపీలో చేరారు. ద్వారకానగర్‌లో ఉన్న కళా ఆసుపత్రి ప్రాంగణంలో వీరంతా డాక్టర్ పీవీఆర్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరందరికీ డాక్టర్ పీవీఆర్ వైఎస్ఆర్ సీపీ కండువాలను కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. మేము ఆశించిన లక్షణాలున్న నాయకుడు ఇంతవరకు మాకు కనబడలేదని, ఇపుడు డాక్టరన్నపై నమ్మకంతో వైఎస్ఆర్ సీపీలో చేరేందుకు సన్నద్ధుల మవుతున్నామని పేర్కొన్నారు. ఒక విద్యావేత్త, సంఘసంస్కర్త, ఉత్త రాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయినిగా పేరుగాంచి ఉచిత వైద్య సేవలం దిస్తున్న కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పీవీఆర్ మార్గదర్శకంలో నడుచు కుని జగనన్నను సీఎంగా గెలిపించేందుకు పాటు పడుతూ, రాజన్న రాజ్య స్థాపనకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ యువత వైఎస్ఆర్ సీపీ పథకాలైన నవరత్నాలు, గడప గడపకూ వైఎస్ఆర్ సీపీ, జగనన్న కావాలి.. జగనన్న రావాలి అంటూ ప్రజలకు సంక్షేమ పథకాలు గురించి విశదీకరించాలని సూచించారు. జగన్ రాకతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు విలసిల్లుతాయని, రాజన్న రాజ్య స్థాపన జరిగి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు యువత తీవ్రంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాజు ప్రసాదు, ఎస్. సన్యాసిరావు, వల్లి శ్రీనివాసరావు, కోసూరి చిట్టిబాబు, పాటోజు అప్పలరాజు, పాటోజు రవి, ధర్మవరపు రవి, పెదపూడి బ్రహ్మజీ, రామోజు విశ్వేశ్వరరావు, కర్రి త్రినాధ్, ఈదలవాడ శివ, గొర్తి ప్రసాద్, అనుపోజు ఆనంద్, బాదవాడ రాజేశ్, పట్నాల సంజయ్, కోసూరి శ్రీను, మానేపల్లి సోమేశ్వరరావు, కోసూరు సురేష్, కోసూరు కిరణ్, పాటోజు మురళీకృష్ణ, పాటోజు ప్రసాద్, వరజాపు రవి, కోసూరు బ్రహ్మజీ, గోడి గంగబాబు, పొన్నాడ ఎల్లాజీ, పోలవరపు సాయి, డాన్ శ్రీను మరియు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# భావాలకు భాష వారధి

## వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: భావాలను స్వేచ్ఛగా పంచుకోవడానికి భాష ఒక వారధిగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటర్ డిసిప్లీనరీ రిఫ్రెషర్ కోర్సు ' ఇండియన్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తరగతిలో వెనుక బడిన విద్యార్థికి సైతం అర్ధమయ్యే విధంగా బోధన జరపాలన్నారు. భారతీయ సాహిత్యం ఎంతో విశిష్టమైనదన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ తమ కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న 370 కార్యక్రమంగా ఇది నిలుస్తుందన్నారు. అనేక సమస్యలకు భాష పరిష్కారాన్ని చూపుతుందని అన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త ఆచార్య వై.ఏడుకొండలు, కేంద్రం ఉప సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఆర్‌సెట్‌లో మాకు అన్యాయం

■ ఏ.పి. బహుజన విద్యార్థి సమాఖ్య సభ్యులు

■ మంత్రి గంటాను కలిసి వినతిపత్రం సమర్పణ



విశాఖపట్నం: ఇటీవల నిర్వహించిన ఎ.పి.ఆర్.సెట్-2018 పరిశోధన ప్రవేశ పరీక్ష ఫలితాలకు సంబంధించి రిజర్వేషన్ కేటగిరికి చెందిన యస్సీ, యస్టీ, బి.సి. వర్గాలకు అన్యాయం జరిగిందని ఏ.పి. బహుజన విద్యార్థి సమాఖ్య విచారం వ్యక్తం చేస్తూ, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావును విశాఖలోని తన నివాసం వద్ద కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్(రాజా) మాట్లాడుతూ ఎ.పి.ఆర్.సెట్ ప్రవేశపరీక్షా ఫలితాలకు సంబంధించి రిజర్వేషన్ కేటగిరికి చెందిన యస్.సి., యస్టీ, బి.సి. వర్గాలకు 45% కటాఫ్‌ను ప్రామాణికం చేయడం వలన మెజారిటీ అభ్యర్థులు ప్రవేశపరీక్షలో అర్హత సాధించలేకపోయారని దీని ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని యూనివర్శిటీల్లో కలిపి, 2500 పిహెచ్.డి సీట్లకు గాను 1100 సీట్లకు మాత్రమే అభ్యర్థులు అర్హత సాధించారన్నారు. మిగిలిపోయిన 1400 సీట్లకు కూడా 45% నుండి 35%కు కటాఫ్ తగ్గించి మిగిలిన సీట్లను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించి, సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి శాఖాపరమైన తగు చర్యలు చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి విజయభాస్కర్, ఆంధ్రా యూనివర్శిటీ విద్యార్థి నాయకులు ముల్ల శంకర్, యండమూరి రాజశేఖర్, బి.మోహన్ మొదలైన వారు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

భీమునిపట్నం : స్థానిక గ్రంధాలయంలో ఈనెల 14 అనగా బుధవారం నుంచి 20వతేదీ వరకు 51వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంధాలయాధికారి బి.వి.ఎస్ అప్పారావు తెలిపారు.

ఈ వారోత్సవాల భాగంగా 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారం భం, పతాకావిష్కరణ,15న పుస్తక ప్రదర్శన, 16న వ్యక్తి సమగ్రాభివృద్ధిలో గ్రంధాలయ పాత్ర అనే అంశంపై ప్రముఖులతో ప్రసంగం, 17న ప్రముఖులను స్మరించు కొనడం, 18న ధరావత్తు సభ్యులను చేర్పించు కార్యక్రమం,19న మహిళా దినోత్సవం, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదినోత్సవం, 20న ముగింపు సభ, వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయడం జరుగుతాదని గ్రంథాలయ అధికారి విలేఖరులకు తెలిపారు.

# ఉత్సాహంగా వి.సి.సి. బాలల దినోత్సవ క్రీడలు



విశాఖ సిటీః బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ (విసిసి) ఆధ్వర్యంలో మంగళవారం జగదాంబ జంక్షన్ దరి ఎల్లమ్మతోటలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించమైనది. నేటి యాంత్రిక జీవితంలో పిల్లలకు ఆటలకు దూరం కావడం, పుస్తకాల మోతతో నెట్టేస్తున్నారు. బహిరంగ ఆటల కంటే టి.వి., వీడియో గేమ్స్ వంటి వాటికి బానిసలైపోతున్నారు. దీంతో విద్యార్థులలో శారీరక, మానశిక ఎదుగుదల లేకుండా పోతున్నది. అలాగే అనేక ప్రైవేటు విద్యా సంస్థల్లో కనీసం ఆట స్థలాలు లేవు. ఆటలకు తగిన సమయం కూడా కేటాయించకుండా హోమ్‌వర్కులు, టెస్టులతో నిత్యం పుస్తకాల మధ్యే విద్యార్థులను ఉంచేవిధంగా చేస్తున్నారు. ఇది పిల్లల్లో మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నది. ఇటువంటి పరిస్థితి నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, మానశిక ఉల్లాసాన్ని అందించేందుకు విసిసి విశాఖపట్నం వ్యాప్తంగా వందకుపైగా కేంద్రాల్లో ఈ బాలల దినోత్సవం సందర్భంగా అనేక రకాల క్రీడలు, మేధో సంబంధిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. వీటిలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా, అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిత్యం జరగాలని విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంచుతున్నది.

దీనికి అనుగుణంగానే వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ జగదాంబ జోన్ ఏరియాలో పిల్లలకు స్వచ్ఛభారత్ పేరుతో శుభ్రతపైన గేమ్స్, డ్రాయింగ్, లక్కీనెంబర్, లెమన్ & స్పూన్, పరుగుపందెం తదితర ఆటలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం విసిసి జగదాంబ జోన్ కోఆర్డినేటర్ వి.భారతి నేతృత్వంలో జరిగాయి. సిఐటియు నాయకులు వై.రాజు, చంద్రమౌళి, విద్యార్థులు అఫ్జల్, దుర్గా, పండు తదితరులు నాయకత్వం వహించారు.

# మనకు తెలియని చరిత్ర చాలా ఉంది

## మేఘాలయ గవర్నర్ తథాగత రాయ్

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: దేశ చరిత్రకు సంబంధించిన మనకు చెప్పని, తెలియని చారిత్రక అంశాలు అనేకం ఉన్నాయని మేఘాలయ రాష్ట్ర గవర్నర్ తథాగత రాయ్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో టెక్విప్ 3లో భాగంగా నిర్వహించిన సదస్సు ' రక్షణ రంగ పరిశోధనలు జరిపే దిశగా భారత దేశ విశ్వవిద్యాలయాలు సామర్ధ్యాలు పెంపు' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇష్టమైన చరిత్ర అంశంపై చారిత్రాత్మక విశ్వవిద్యాలయలో ప్రసంగించడం ఆనందాన్నిచ్చిందన్నారు. దేశ విభజన చాలా బాధాకరమైన అంశమన్నారు. పంజాబ్ విభజనలపై అనేక పుస్తకాలు, సినిమాలు వచ్చాయన్నారు. అదే విధంగా తూర్పు ప్రాంతంలో జరిగిన బెంగాల్ విభజన అంతగా వెలుగులోనికి రాలేదన్నారు. అనేక దురాగతాలు చోటుచేసుకున్నాయన్నారు.

విభిన్న రూపాలలో నిరంతరం నిరసనలు, ఆందోళనలు కొనసాగేవన్నారు. కాంగ్రెస్, ముస్లింలీగ్, అంబేద్కర్ స్థాపించిన షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ తదితర సంస్థలు ప్రభావంతంగా ఉన్నాయన్నారు. కుల ఆధారితంగా ఓటర్ల విభజన జరిగిందన్నారు. 1937లో ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, ముస్లింలీగ్ ఒక అవగాహనతో ఎన్నికలకు వచ్చాయన్నారు. తదనంతర సంఘటలను ఆయన వివరించారు.

బెంగాల్‌లో జరిగిన పలు సంఘటనలను ఉదహరించారు. పాకిస్తాన్, భారత్‌లో ప్రజలు దేశాన్ని విడిచి రావడం వంటి సంఘటనలు తెలియజేశారు. 1944లో గాంధీ-జిన్నాల మధ్య జరిగిన చర్చలు, 1946లో నెహ్రూ చేసిన ప్రసంగం వంటివి వెలుగులోనికి రాలేదన్నారు. అబుల్ కలామ్ అజాద్ రచించిన పుస్తకంలో 30 పేజీలు దీనితో ముడిపడి ఉన్నాయన్నారు. దశాబ్దాల తరువాత ఇవి ముద్రణకు నోచుకున్నాయన్నారు. గాంధీజీ పలుమార్లు జిన్నాతో మాట్లాడేప్రయత్నం చేయడానికి వెళ్లారని, జిన్నా మాత్రం ఎన్నడూ గాంధీతో మాట్లాడటానికి రాలేదన్నారు. స్వాతంత్ర్యానికి ముందే పాకిస్తాన్ వేరుపడాలనే ఆలోచన ఉందని దీనిని నిలువరించే ప్రయత్నం పూర్తిస్థాయిలో జరగలేదనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

అర్ధ శతాబ్ధం క్రితం ఈ ప్రయత్నం జరిగిందన్నారు. తాను 50 సంవత్సరాల క్రితం విశాఖకు రావడం జరిగిందన్నారు. రైల్వేలో ప్రొబేషన్ అధికారిగా తాను ఇక్కడ పనిచేసానన్నారు. అప్పట్లో ఈ ప్రాంతాన్ని వాల్తేర్‌గా పిలచేవారని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అమెరికాలో అధికశాతం మంది తెలుగువారు ఉన్నారనడానికి ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతతో తాము పనిచేయడం జరుగుతోందన్నారు. దేశ రక్షణ అవసరాలకు అనుగుణంగానే యుద్ధం చేయడం జరుగుతోందన్నారు. మన దేశంలో స్వీయ పరిశోధనలు మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

# ఘనంగా ధనమ్మ జన్మదిన వేడుకలు



అనకాపల్లి : కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ మలసాల ధనమ్మ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, మలసాల కుమార్‌రాజా ఎంపిపి పంచదార్ల లక్ష్మి, పెంటకోట సుబ్బలక్ష్మి, తదితరులు మలసాల ధనమ్మ, మలసాల రమణారావు దంపతులను గజమాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్‌ఈసిఎస్ ఎండీ శ్రీనివాసరాజు పి.వి ప్రసాద్, ఎ.ఓ జానకిరావు, ధనమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మండలంలో కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# నేటినుంచి ఎయులో అరుదైన పుస్తక ప్రదర్శన

## ఈ నెల 20వరకు నిర్వహణ

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌: ఆంధ్రాయూనివర్సిటీలోని పుస్తక భాండాగారంలో విలువైన పుస్తకాలను ప్రజలు,విద్యార్థులు, మేధావుల సందర్శనార్థం ఈనెల 14వ తేదీనుంచి 20 వరకు వర్సిటీలోని డాక్టర్ వివిఎస్.కృష్ణా లైబ్రరీ వేదికగా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. దేశంలోనే ఎంతో ప్రాచుర్యం గన్న డాక్టర్ వివిఎస్.కృష్ణాలైబ్రరీని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి 1927లో స్థాపించారు. ప్రస్తుతం ఈ గ్రంథాలయంలో అరుదైన, అతిప్రాచీనమైన తాళపత్రగ్రంథాలు, డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులైన నెహ్రూ, అంబేద్కర్ తదితరుల సంతకాలతో కూడిన భారత రాజ్యాంగం ఒరిజల్ ప్రతితో పాటు దేశంలోనే అరుదైన గ్రంథాలు సందర్శనార్థం అందుబాటులో ఉంచనున్నారు. డాక్టర్ వివిఎస్.కృష్ణాలైబ్రరీ 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. 16,614 చదరపు మీటర్లలో విస్తీర్ణంలో రీడింగ్ రూం ఉంది. అత్యంత విలువైన తాళపత్ర గ్రంథాలు మొత్తం 2,075 ఉన్నాయి. సిడి రోమ్ కలెక్షన్‌లు 1000, ఈ-జర్నల్స్ 8,679 ఉన్నాయి. ప్రతిరోజు సుమారు 900 మంది ఈ గ్రంథాలయంనకు సందర్శనార్థం వస్తుంటారు. రీడింగ్‌రూంలో సుమారు 300 మంది చదువుకుంటుంటారు. తాళపత్ర గ్రంథాల్లో సంస్కృతంలో మొత్తం 1220 ఉన్నాయి. ప్రాకృత భాషలో 12, పాళి భాషలో 12, తెలుగుభాషలో 447, బెంగాళీ భాషలో మొత్తం 13 తాళపత్ర గ్రంథాలున్నాయి. ఈ పుస్తక ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి, రాత్రి 7 వరకు ఉంటుంది. లైబ్రరీలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో పుస్తకాలు, లోన్‌బుక్స్, టెక్స్‌బుక్స్, రిఫెరెన్స్‌బుక్స్, మొదటి అంతస్తులో పీరియాడికల్స్, కరెంట్ పీరియాడికల్స్, మధ్యఫ్లోర్‌లో థిసెస్ సెక్షన్, ఇండెక్స్ జర్నల్స్ తదితరాలున్నాయి. లైబ్రరీ వీక్ సందర్భంగా ఈనెల 16వ తేదీన జె-గేట్‌పై, 19వ తేదీన వెబ్ ఆఫ్‌సైన్స్‌పై ఆచార్యులుకు, పరిశోధకులకు ప్రత్యేక వర్కుషాప్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు, విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని ఆచార్య కె.విశ్వేశ్వరరావు కోరారు.

# హైందవ ధర్మ పరిరక్షణకు కృషి

## బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో దీక్షాధారులకు నిత్యాన్నదానం

## ప్రారంభించనున్న శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



మురళీనగర్ : భారత దేశ సనాతన సాంప్రదాయాలలో భాగంగా జగద్గురు ఆదిశంకరాచార్య కృపతో శ్రీచరణుల ఆశీస్సులతో హైందవ ధర్మ పరిరక్షణ కొరకు తన శక్తిమేర కృషి చేస్తున్నట్లు జై భారత్ నగర్ గ్రామాధ్యక్షుడు, సంఘ సేవకుడు డాక్టర్ బొగ్గు శ్రీను తెలియజేశారు. మంగళవారం 38వ వార్డు బర్మా క్యాంపులో కొలువై ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా. బొగ్గు శ్రీను మాట్లాడుతూ విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి ఆశీస్సులతో గత సంవత్సరం ప్రారంభించిన అయ్యప్ప స్వామి దీక్షాధారుల మహా నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగినట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా మహా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. నేటి (బుధవారం) నుండి జైభారత్‌నగర్ (బర్మా క్యాంపు)లోగల తన నివాస ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీచరణుల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు బొగ్గు శ్రీను తెలియజేశారు. 21రోజుల పాటు నిర్విరామంగా ఈ మహా నిత్యాన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని, 19వ తేదీ కార్తీక మాస 2వ సోమవారం, ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పీఠ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు అయ్యప్ప, భవాని, శివ తదితర దీక్షాధారులంతా తప్పక హాజరయి స్వామి కృపాకరుణా కటాక్షాలను పొందగలరని ఆశిస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో పోలాకి ఈశ్వరరావు (చిన్న), కె మురళీ కృష్ణ, శివ అప్పారావు, పండా శ్రీను, విజయవాడ శ్రీను మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

# లాంఛనంగా ఎన్నికల ప్రక్రియ

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత శాసనసభకు జరుగుతున్న తొలి ఎన్నికలకు ప్రకటన విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియ లాంఛనంగా ప్రారంభమైంది. నిజానికి ముఖ్యమం త్రి కేసీఆర్ శాసనసభ రద్దుకు సిఫారసు చేసినప్పుడే ఎన్నికల వాతావరణం నెలకొన్నది. నాలుగున్నరేండ్లలో రాష్ట్రాన్ని తన దార్శనికతకు అనుగుణంగా పరిపాలించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్ళా తన పాలన కొనసాగింపునకు ప్రజాతీర్పు కోరుతున్నారు. కేసీఆర్ మొదట్లోనే, ఒకే విడతలో 105గురు అభ్యర్థులను, అదీ పాతవారిని ఖరారు చేయడంతో వారు ప్రజల్లో ప్రచారం చేసుకోవడానికి ఆస్కారం ఏర్పడ్డది. గతంలో ఎన్నికలు జరిగితే కనీసం రెండు పార్టీల హోరాహోరీ ప్రచారం కనిపించేది. కానీ ఈసారి ఇప్పటివరకైతే ప్రచారం ఏకపక్షంగా సాగుతున్నది. టీఆర్ఎస్ అభ్యర్థులు ఒక దశ ప్రచారం పూర్తి చేసుకున్నారు. ఒక కూటమిగా ఏర్పడాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ తదితర పార్టీల ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. రాజకీయపార్టీల సంగతెట్లా ఉన్నా తెలంగాణ సమాజం గర్వపడదగిన సందర్భమిది. తెలంగాణ ఏర్పడితే విఫల రాష్ట్రం ఏర్పడుతుందని, మనకు స్వయంగా పాలించుకోవడం చేతకాదని పరాయి పాలకులు పదేపదే ఎగతాళి చేసేవారు. కానీ స్వరాష్ట్రం సాధించుకోవడమే కాకుండా, నాలుగున్నరేండ్లు విజయవంతంగా పాలించుకోగలిగాం. నాలుగున్నరేండ్లన్నట్టే కానీ, ఈ స్వల్ప వ్యవధిలోనే మనం ఎవరికీ తీసిపోమని నిరూపించుకున్నాం. తెలంగాణ ప్రభుత్వాన్ని కూలదోయడానికి పరాయి శక్తులు పన్నిన కుట్రలను తిప్పికొట్టడమే కాకుండా, అనేకరంగాలలో వేగవంతమైన అభివృద్ధితో దూసుకుపోతున్నాం. అనేక రంగాలలో ప్రశంసలు, పతకాలు సాధించుకొని చరిత్ర సృష్టించినం. ఈ ఎన్నికల తరువాత కూడా ఇదే రీతిలో అభివృద్ధి చెందడమనేది ప్రజలు వేసే ఓటు మీద ఆధారపడి ఉంటుంది. ఒకటి రెండు అవాంఛనీయ సంఘటనలను మినహాయిస్తే, శాసన సభ చర్చలను ఎంతో హుందాగా, నిర్మాణాత్మకంగా జరుపుకున్న ఘనత మన శాసన సభ్యులకు ఉన్నది. ఈ విషయంలో దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచాం. శాసన సభ ఎన్నికలను కూడా అదే స్ఫూర్తితో ప్రజాస్వామిక దృక్పథంతో జరుపుకోవాలె. ఎన్నికలు అనగానే పరస్పరం తిట్టుకోవడం, నిరాధార ఆరోపణలతో బురద జల్లుకోవడమనే దురభిప్రాయం ఉన్నది. ఎన్నికలలో హింస చెలరేగడమనేది సాధారణమైపోయిం ది. కొన్ని దశాబ్దాలుగా హింసాత్మక ధోరణి పెరిగిపోతున్నది. ఏదో ఒక రాష్ట్రమని కాదు, దేశమంతటా అదే దుస్థితి. తెలంగాణ రాష్ట్రం అందుకు భిన్నమైనదనే పేరు తేవాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పక్షాల అభ్యర్థుల మీద ఉన్నది. పరాయి పాలనలో ఉన్నప్పుడు ఎన్నికలంటే, శాంతి భద్రతల సమస్య ప్రధానమైందిగా ముందుకొచ్చేది. గ్రామ గ్రామాన భయానక పరిస్థితులు ఉండేవి. సాధారణ పరిస్థితుల్లోనే హింసాత్మక ఘటనలు పరిపాటి. అటువంటిది పోలింగ్ సందర్భంలో యుద్ధ భూమిలో పనిచేస్తున్నట్టుగా ఉందని కొన్నిప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు చెప్పుకునేవారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం ప్రశాంతతకు మారుపేరుగా నిలువడం మనం సాధించిన ఘనవిజయం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టే కానీ, తెలంగాణ సమాజం మాత్రం పరాయి పాలనలో అనేక కష్టనష్టాలను అనుభవించింది. ఎంతో పోరాడి సొంత రాష్ట్రాన్ని సాధించుకున్నది. స్వపరిపాలన ఎంత మధురంగా ఉంటుందో తెలిసిన తరం మనది. అందువల్ల మన స్వపరిపాలనను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. దేశవ్యాప్తంగా ఎన్నికలలో అనేక విపరీత పోకడలు చోటు చేసుకుంటున్నాయి. ఓటర్లను ప్రలో భ పెట్టడం కోసం అభ్యర్థులు అనేక అడ్డదారులు తొక్కుతున్నారు. ధనబలం, కండబలం ప్రజాస్వామికస్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా ప్రజాస్వామిక సంస్కృతిక ఉట్టిపడే రీతిలో ఎన్నికలను నిర్వహించుకోవాలె. అయితే అది అంత సులభం కాదు. ఏదో ఒక రాజకీయ పక్షం తలుచుకుంటే అమలయ్యేది కాదు. ప్రజ లు చైతన్యవంతులైనప్పుడే రాజకీయాలలో మార్పు లు వస్తాయి. డబ్బుదస్సంతో మభ్యపెట్టకుండా, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారానే ఓట్లు తెచ్చుకునే రాజకీయ సంస్కృతిని పార్టీలు ప్రోత్సహించాలె. ప్రగతి నిరోధకులను, విచ్ఛిన్నకారులను, పరాయి శక్తుల ఆదేశాలకు తలొగ్గే పరాన్నజీవులను ఎన్నుకుంటే రాష్ట్రంలో మళ్ళా వలస పాలన నాటి అరాచక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉన్నది. కొత్త రాష్ట్రాన్ని ఏర్పరచుకున్నాం కానీ, ఇంకా కొత్త రాష్ట్రాన్ని నిర్మించుకోలేదు.

# ఆర్‌బీఐ వడ్డీరేట్లను పెంచకపోవచ్చు

### ద్రవ్యోల్బణం సానుకూలంగా ఉండటం వల్లేనని అంచనాలు




ముంబయి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో ద్రవ్యోల్బణం సానుకూలంగా ఉంటుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. ఈ అంచనాలతో రానున్న ఆరు నెలల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నట్లు తాజాగా నివేదికలు వెల్లడిస్తున్నాయి. వెలువడిన గణాంకాల ప్రకారం.. వినియోగదారుల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఏడాది కనిష్ఠానికి తగ్గి 3.31శాతంగా నమోదైంది. ఈ ఏడాది సెప్టెంబరు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.7శాతంగా నమోదుకాగా, 2017 అక్టోబరులో 3.58 శాతంగా నమోదైంది. 2017 సెప్టెంబరులో నమోదైన 3.28 శాతం తరవాత మళ్లీ గత నెలలోనే అత్యంత తక్కువకు చేరింది. ఇలా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో కీలక వడ్డీరేట్లను పెంచే అవసరం ఆర్‌బీఐకి ఉండకపోవచ్చని అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

2018-19 ఆర్థిక సంవత్సరం రెండో అర్ధభాగంలో ద్రవ్యోల్బణం సానుకూలంగా ఉండొచ్చు. దీంతో మిగతా ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను పెంచే అవకాశాలు చాలా తక్కువగా కన్పిస్తున్నాయి అని కొటక్ ఎకనమిక్ రీసర్చ్ తెలిపింది. రెండో అర్ధభాగంలో ద్రవ్యోల్బణం 2.8 నుంచి 4.3శాతం మధ్యలో ఉండొచ్చని కొటక్ అంచనా వేస్తోంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు నాలుగుసార్లు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరిగింది. ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఆ తర్వాత జూన్, ఆగస్టు నెలల్లో జరిగిన ద్వైమాసిక సమీక్షల్లో మాత్రం వరుసగా వడ్డీరేట్లను పెంచింది. దీంతో రెపో రేటు 6.5శాతానికి పెరిగింది. ఇటీవల అక్టోబరులో జరిగిన సమావేశంలో మళ్లీ యథాతథంగా ఉంచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా రెండు సార్లు ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్ష జరగనుంది. వీటిల్లోనూ వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు జరగకపోవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. అయితే కనీస మద్దతు ధర, చమురు ధరలు, అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితులు, రూపాయి పతనం వంటివాటిపై ఆర్‌బీఐ దృష్టిపెట్టే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయి.

# కాంగ్రెస్ జాబితాపై రేణుకా చౌదరి అసంతృప్తి



దిల్లీ: కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితాపై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అసంతృప్తి వ్యక్తంచేశారు. అభ్యర్థుల జాబితా రూపకల్పనలో తనను సంప్రదించలేదన్నారు. జాబితా రూపకల్పనలో సామాజిక వర్గాల సమతూకం పాటించలేదని విమర్శించారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను విస్మరించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన తొలి జాబితాలో మార్పులు జరుగుతాయని తాను అనుకోవడంలేదన్నారు. సమీకరణాల ప్రభావం ఎలా ఉంటుందో డిసెంబర్ 11న తెలుస్తుందని చెప్పారు. సమీకరణాల ప్రభావం ఎలా ఉంటుందో డిసెంబర్ 11న తెలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ గెలవాలని తాను కోరుకుంటున్నానని, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఆమె చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు తథ్యమన్నారు. ప్రచారంలో వెనుకబడటంలేదని, ఆఖరి నిమిషంలో తామే ముందుకొస్తామని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు. పోటీ చేయాలని కార్యకర్తలు, అభిమానుల నుంచి తనకు చాలా ఒత్తిడి వచ్చిందని తెలిపారు.

# ఉప ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : కమల్

చెన్నై: తమిళనాడులోని 20 నియోజకవర్గాలకు జరగబోయే ఉప ఎన్నికల్లో ఎంఎన్‌ఎం ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసన్ తెలిపారు. ఇంతకు ముందు కాంగ్రెస్‌తో కలిసి సాగే అంశాన్ని పరిశీలిస్తానని, కాకుంటే డీఎంకే నుంచి కాంగ్రెస్ విడిపోతేనే అది సాధ్యమని కమల్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ కాంగ్రెస్, డీఎంకేల పొత్తు కొనసాగుతూనే ఉంది. భాజపా మాటలు విని డీఎంకే, కాంగ్రెస్ కూటమిని విడగొట్టేందుకు కమల్ యత్నిస్తున్నారని టీఎన్‌సీసీ అధ్యక్షుడు తిరునావుక్కరస్ ఇంతకు ముందు ఆరోపించారు. కమల్ పార్టీతో కూటమి లేదని దిల్లీ కాంగ్రెస్ పెద్దలు కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు కమల్‌హాసన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాన్ని కొత్తగా తీర్చిదిద్దాల్సిన శిల్పులు ప్రజలేనని పేర్కొన్నారు. వారు డబ్బు కోసం ఓట్లు వేయరని తెలిపారు. విలువైన ఓటును అనాలోచితంగా వేసి ఐదేళ్లు రాష్ట్రాన్ని దుర్మార్గుల చేతిలో పెట్టకూడదని కోరారు. తమిళనాడులో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలు కోరికలు తీర్చేందుకు వీలవుతుందని, కావున ప్రజలను నమ్మి ఎంఎన్‌ఎం పోటీ చేస్తుందని తెలిపారు. తాను సినిమాలో సంపాదించిన పేరును నమ్మి పార్టీ ప్రారంభించలేదన్నారు. ప్రజలను నమ్మి వచ్చానని తెలిపారు. వెళ్లే చోటల్లా ప్రజలు తనకు మద్దతు ఇస్తున్నారని, వారి కోరికలు నెరవేర్చాలంటే ఓటు హక్కు వినియోగించుకుని ఎంఎన్‌ఎంను గెలిపించాలని కోరారు.

# జనగామ టిక్కెట్ నాదే: పొన్నాల

దిల్లీ: మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు తొలి జాబితాలో టిక్కెట్ కేటాయించకపోవడం ఆశ్చర్యం కలిగించిందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరు పట్ల అసంతృప్తితో ఉన్న పొన్నాల.. పార్టీ పెద్దలను కలిసేందుకు ఈరోజు దిల్లీ వచ్చారు. పార్టీకి తాను చేసిన సేవలను వారికి గుర్తుచేస్తూ జనగామ టిక్కెట్‌ను తనకే కేటాయించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... జనగామ టిక్కెట్‌ను తెలంగాణ జన సమితికి కేటాయిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

తెజస కూడా ఆ టిక్కెట్ కోరుతున్నట్లు ఎక్కడా సమాచారం లేదని.. కోదండరామ్ ఎక్కడా దాని గురించి మాట్లాడటం లేదన్నారు. సీట్ల సర్దుబాటులో భాగంగా కొన్ని సీట్లను కాంగ్రెస్ పార్టీ వదులుకోవాల్సి వస్తోందన్నారు. రెండో జాబితాలో తనకు టిక్కెట్ కచ్చితంగా వస్తుందని పొన్నాల ధీమా వ్యక్తం చేశారు.

## సమయం

### మనిషి ప్రవర్తన

మంచి మనస్సు ఆలోచనా ధోరణి
సమాజ శ్రేయస్సు, పరుల హితం
పరోపకారం, క్షమాగుణం
సహనం, సర్వజీవ సమానత్వం
సాత్విక ప్రవర్తన, మితభాషణం
సజ్జన సాంగత్యం, ప్రేమతత్వం
సత్పురుషుల ఆలోచనా తత్వం
మనందరికీ స్ఫూర్తిదాయకం
కోరికలను నియంత్రించుకోవడం
అరిషడ్వర్గాలను లోబరుచుకోవడం
మానవసేవే ప్రధాన కర్తవ్యంగా
ముందుకు సాగడం అవశ్యం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : కార్తీక; తిథి : సప్తమి రా.తె.4.37; శ్రవణం పూర్తి, ఉ.వ.9.14ల 11.00 — బుధవారం 14-11-2018

**మేషం** : ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసి వస్తుంది. బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపు తున్నపుడు ఏకాగ్రత ముఖ్యం.నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.మీ స్థోమ తకు మించిన వాగ్దానాల వల్ల ఇబ్బందుల ఎదుర్కొంటారు.

**సింహం** :పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసు కోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంక ల్పం నెరవేరుతుంది.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్ట మవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.


**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగ స్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకు పనిభారం అధికమవుతుంది.

**మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది.

## సంకీర్తన

# గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యం



గృహ ప్రవేశము అనేది ఒక కొత్త ఇంటిలోకి ఒక వ్యక్తి మొదటగా ప్రవేశించే సందర్భంగా నిర్వహించే వేడుక. ఇల్లు సిద్ధం అయ్యాక, కుటుంబ జ్యోతిషశాస్త్ర పట్టికల ద్వారా ఆ ఇంటికి వెళ్ళే ఒక పవిత్రమైన రోజు నిర్ణయించబడుతుంది.

గృహ ప్రవేశము సమయంలో పంచాంగము మరియు పవిత్రమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మన పురాతన గ్రంథములలో గృహ ప్రవేశాన్ని మూడు రకాలుగా పేర్కొన్నారు.

**గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత అపూర్వం:** కొత్తగా ఎంపిక చేసిన భూమి మీద కొత్తగా నిర్మించిన ఇంటికి మొదటి ప్రవేశాన్ని అపూర్వ (కొత్త) గృహ ప్రవేశము అంటారు.

**గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత సంపూర్ణం:** విదేశాల్లో లేదా మిగిలిన ప్రాంతాల్లో లేదా వలసలు వెళ్లి వచ్చిన తర్వాత అప్పటికే ఉన్న ఇంటిలోకి ప్రవేశాన్ని సపూర్వ గృహ ప్రవేశము అంటారు.

**గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత ద్వంద్ వహ్:** అగ్ని, వరద, భూకంపం వంటి వాటి వల్ల దెబ్బతిన్న ఇల్లు పునర్నిర్మాణం లేదా పునరద్ధరణ అయిన తర్వాత ఇంటి లోకి ప్రవేశాన్ని ద్వంద్ వహ్ గృహ ప్రవేశం అంటారు.

అపూర్వ గృహ ప్రవేశము కోసం, ఖచ్చితమైన పవిత్రమైన సమయం అవసరం. సపూర్వ గృహ ప్రవేశం, ద్వంద్ వహ్ గృహ ప్రవేశం కొరకు పంచాంగం యొక్క స్వచ్ఛతను పరిశీలనలోకి తీసుకోవాలి.

గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత పవిత్రమైన సమయాలు లేదా ముహూర్తాలు సూర్యుడు ఉత్తరాయణ స్థానం లో ఉన్నప్పుడు కొత్తగా నిర్మించిన ఇంట్లో, మొదటగా ప్రవేశిం చటం శుభప్రదముగా ఉంది. పాత, పునరుద్ధరించిన ఇళ్ళకు గురు (బృహస్పతి) లేదా శుక్ర (వీనస్) సెట్ చేయాలి. (ఈ సందర్భంలో నక్షత్రాల పట్టింపు లేదు). గృహ ప్రవేశము కొరకు చాంద్రమాన క్యాలెండర్ ఆధారంగా శుభప్రదమైన నెలలు ఉన్నాయి. గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత వాస్తు పూజ వాస్తు దేవత కోసం వాస్తు పూజను ఇంటిలోకి నిజమైన ప్రవేశం ముందు ఇంటి బయట నిర్వహిస్తారు. ఒక రాగి కుండలో నిండుగా నీటిని పోసి, నవ ధాన్యాలు (తొమ్మిది రకాల ధాన్యాలు), ఒక రూపాయి నాణెం వేస్తారు. ఆ కుండ మీద కొబ్బరికాయను పెడతారు. ఆ కొబ్బరికాయను ఎర్రని వస్త్రంతో కప్పి మరియు ఎర్రని దారంతో ముడి వేస్తారు. ఆ తరువాత పూజారి పూజను ప్రారంభిస్తాడు. ఈ రాగి కుండను భర్త, భార్య కలిసి పట్టుకొని హోమంనకు సమీపంలో ఉంచుతారు. గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత వాస్తు శాంతి వాస్తు శాంతి లేదా గృహ శాంతిలో హోమం ఉంటుంది. ఈ హోమంను గ్రహాల హానికరమైన ప్రభావాలు నిరోధించడానికి, ప్రతికూల స్పందన లను తొలగించి ఒక శాంతియుత వాతావరణాన్ని సృష్టించడానికి నిర్వహిస్తారు. అన్ని పూజలు ముగిసిన తర్వాత, ఒక విందును పూజారికి సమర్పిస్తారు. అంతేకాక అతనికి చేసిన సేవలు మరియు మంచి శుభాకాంక్షల కోసం కొంత దక్షిణ లేదా రుసుమును ఇస్తారు. ఈ రెండు పూజలు అవసరం. గణపతి పూజ, సత్యనారాయణ పూజ, వైకల్పికం లక్ష్మీ పూజ వంటి ఇతర పూజలకు పూజారి సిఫార్స్ ఉంటే చేయవచ్చు. గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత గృహ ప్రవేశములో చేయవలసినవి మరియు చేయకూడనివి గృహ ప్రవేశము అంతవరకు పూర్తి కాలేదు.

ఇంటికి తలుపులు మరియు షట్టర్లు అమర్చాలి. పై కప్పు కప్పబడి ఉండాలి. వాస్తు దేవతల పూజలు లేదా త్యాగాలు ఇవ్వాలి పూజారులకు విందు ఇవ్వాలి. ఇంటిలో ఎవరైనా గర్భవతిగా ఉంటే గృహ ప్రవేశం చేయకూడదు.

గృహప్రవేశ వేడుక యొక్క ప్రాముఖ్యత అయితే కొత్త ఇంటికి వెళ్ళేటప్పుడు పైన చెప్పిన పాయింట్లు పరిగణించరు. అవి నివసించే వారికి ఇబ్బంది మరియు కష్టములు తేగలదు. అందు వలన, ఒక ఇంట్లో నివసిస్తున్నప్పుడు అన్ని ఆచారాలను వేదాలలో ఇచ్చిన పద్ధతి ప్రకారం పూర్తి అయిన తర్వాతే పరిగణించాలి. గృహ ప్రవేశము వేడుక పూర్తి అయిన తర్వాత ఆ కుటుంబం కొత్త ఇంటిలోకి ప్రవేశించవచ్చు. అంతేకాక ఇంటిని ఎక్కువ రోజులు లాక్ వేసి ఉంచటం అశుభంగా పరిగణిం చబడుతుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## సన్ స్కూల్‌లో అవగాహనా సదస్సు



భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్‌లో మంగళవారం భీమిలి ఎస్,ఐ పి.శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులకు రోడ్ ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయుసు లోనే వాహనాలు నడిపితే అనర్థాలు, అలాగే వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవలాసిన జాగ్రత్తలు,దుర అలవాట్లు లోను కాకూడదని ,నేటి సమాజం లో ఎలా మసలు కోవా లో వివరించారు. ఫోన్ వాడకం వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించారు.మైనర్ ఎలోప్ మెంట్ గురించి వివరించారు.సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పోర పాటు తప్పు నేరం అనే విషయాలు అలాగే బాలిక విద్య క్రమశిక్షణ గురించి వివరించారు.విద్యార్థుల్లో సద్భావనా సద్బుద్ధి విషయాలపై ప్రేరేపిస్తూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇందులో ఉపాద్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు మీరితే చర్యలు తప్పవు

కంచరపాలెం ట్రాఫిక్ సిఐ జి.శ్రీనివాసరావు



కంచరపాలెం : ట్రాఫిక్ నిబంధనలు మీరి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ జి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు కంచరపాలెం, ఊర్వశి కూడలి, బిర్ల కూడలి తదితర ప్రాంతల్లో మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఆయన నిబంధనలు అతిక్రమించి రహదారిపై వాహనాలు నడుపుతున్న వారికి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్బంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగహన కల్పించారు. వాహనాలకు తగిన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడపడం, అదేవిధంగా సెల్ మాట్లడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. ముఖ్యంగా మైనర్‌లకు తల్లి దండ్రులు వాహనాలు ఇవ్వరాదని తమ తనిఖీల్లో వాహనాలు నడుపుతు మైనర్లు పట్టుబడితే తల్లి దండ్రులను బాధ్యులుగా చేస్తూ వారిపై కేసు నమోదు చేస్తామని సూచించారు. రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఈ సందర్బంగా ఆయన కోరారు.

## అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు

### ఈనెల 27వ తేదీ నాటికి పూర్తి చేయాలి



విశాఖపట్నం: అంగన్‌వాడీ భవనాలు మరియు మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి ఈనెల 27వతేదీ నాటికి పూర్తి చేయాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 116 భవనాలు పూర్తి అవ్వగా, 566 వివిధ దశలలో ఉన్నాయని, మిగిలిన 97 భవన నిర్మాణాఉల ఇంతవరకు మొదలు పెట్టలేదని, కాబట్టి వీటన్నింటికి సంబంధించి 15 రోజులు సమయం ఇవ్వడం జరిగిందని ఈ లోపుగా పూర్తిస్థాయిలో పనులను ముగించాలన్నారు.

ఈనెల 28వతేదీన జరగనున్న కలెక్టర్ కాన్ఫరెన్స్ నాటికి పెండింగ్ లేకుండా నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పనుల తీరును ఏ రోజుకారోజు రిపోర్టును అందజేయాలన్నారు. భవనాలకు సంబంధించి విద్యుత్తు కనెక్షన్లను, తాగునీటికి సంబంధించిన పైపులైన్ల పనులను పూర్తి చేయాలన్నారు.

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సరియైన పౌష్టికాహారాన్ని అందజేసే విధంగా చూడాలన్నారు. గుడ్లు పంపిణీ సక్రమంగా అమలు జరగదం లేదని తన దృష్టికి వచ్చిందని సంబంధిత కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వస్తే వారిపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రిజిష్టర్లకు సంబంధించి డేటా ఎంట్రీ నమోదు చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి సునంద, సూపర్‌వైజర్లు, సిడిపిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిత్లీ తుఫాన్ బాధితులకు జనసేన నాయకులు సహాయం



భీమునిపట్నం : శ్రీకాకుళం జిల్లాలో తితిలీ తుఫాన్ బాధితులకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్. శ్రీకాకుళం జిల్లాలోని చీర్ ఎచైల్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పలాస కు దగ్గరలో వు న్న దిబ్బవానిపాలెం ,చినబడేం, ,సిద్ధికొండ , ఫ్యాక్టరీ కాలనీ పండి గల్లీ మొదలగు గ్రామాల్లో సుమారు 120 మంది పిల్లలకు ఒకొక్కరికి వెయ్య రూపాయులు విలువ చేసే నిత్యావసర సరుకులు,,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుష్మా రాయి,భీమిలి జనసేన నాయుకులు అజయ్, రమణ, చీర్‌ఎచైల్డ్ ప్రతినిధులు జాన్ సుధా కర్, తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో పలు సేవా కార్యక్రమాలు

- పరవాడ స్మశాన వాటికకు మహర్ధశ
- ప్రజాసేవే పోతినాయుడు లక్ష్యం



పరవాడ:మండలకేంద్రమైన పరవాడలో పైలపోతినాయుడు పలు అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ ప్రజాసేవే లక్ష్యం ప్రజలు అనందమే ముఖ్యమని గ్రామపెద్దలు పైల పోతినాయుడు (పెద్దింటి)అన్నారు. అక్టోబర్ పన్నెండు రెండువేల పదన్నాలుగు లో వచ్చిన హుద్ హుద్ తుఫాన్ దాటికి పరవాడగ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన కారణంగా నీరులేక ప్రజలు ఇబ్బంది పడతుంటే వెంటనేస్పందించిన పైల పోతినాయుడు కొత్తజనరేటర్ తప్పించి ప్రజలు యొక్క నీటిఅవసరాలును తీర్చారు. సుమారు నెలరోజులుపాటు బందువులు మరియు బొంకులదిబ్బయూత్ సభ్యులు తో కలిసి గ్రామంలో జనరేటర్ తిప్పుతూ ప్రజలు యొక్క అవసరాలను తీర్చారు.యువతి యువకులు జనరేటర్ సహయముతో తమ మొబైల్స్ కుచార్జింగ్ పెట్టికోని తమయొక్క కుటుంబసభ్యులయోగక్షేమాలు తెలిసికునేవారు. పరవాడ గ్రామంలో గల ఊరచెరవు మదాలనుండి వచ్చేనీరు వృధాగా పోకుండా పైపులు ఏర్పాటుచేసి నీరు కట్టటుకు వీలుగా వాల్వులు బిగించారు. దీనిపలితంగా చెరువులో నీరు ఉండేది.గ్రామంలో మురికి కాల్వలు మీద మూతలులేనందున చెత్తచెదారంతో పాటు దుర్వాసన వెదజల్లేది.దీని వలన ప్రజలు అనేకఇబ్బందిలు పడేవారు. వీటిని దృష్టిలో పెట్టుకున్న పైలపోతినాయుడు శ్రీకల్కి భగవాన్ మానవసేవా సమితి మరియు ప్రజలుయొక్క సహకారముతో బొంకుల దిబ్బవీదినుండి కంకటాలవారివీది వరకు మరియు జగన్నాదంవీది, జంగాలవీది, రామాలయం వీధిలో పలుచోట్ల కాల్వలుపై మూతలు వేశారు. పరవాడలో వున్న నూకాలమ్మ తల్లి గుడికివెళ్ళే మార్గంలో సుమారు పదికుటుంబాలు నివశిస్తున్నాయి. ఈమార్గంలో వున్న గెడ్డ ఊరచెరువు నుండివచ్చే నీరు వర్షాకాలంలో ప్రవహించడము గెడ్డదాటడానికి ప్రజలు మరియు స్కూల్ పిల్లలుసైతము ఇబ్బంది పడేవారు. అక్కడ ప్రజలు సహకారముతో పైలపోతినాయుడు గ్రావెల్ తో కాలినడక మార్గంనిర్మించి నీరు పోవుటకు వీలుగా కల్వర్టు నిర్మించారు. పరవాడ స్మశానవాటికను పైలపోతినాయుడు అద్వర్యంలో గ్రామపెద్దలు మరియు ప్రజలు యొక్క అర్థికసహాయముతో రూపురేఖలునుమార్చారు. స్మశానవాటికలో బోరు, కొళాయిలు, రేకులుషెడ్లు, కుర్చోవడానికి సిమెంట్ బల్లలును ఏర్పాటు చేసి నందనవనంగాతీర్చిదిద్దారు.

## స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఆశీస్సులు అందుకున్న భువనేశ్వర్ ఎంపీ ప్రసన్నకుమార్ పాఠశాని





విశాఖపట్నం : షణ్మతస్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని, శ్రీ బాలస్వామి భువనేశ్వర్ ఎంపీ ప్రసన్న కుమార్ పాఠశాని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠ ప్రాంగణంలో గల సకల దేవతా మూర్తులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజ్య స్వామిజీతో గంటసేపు ఏకాం తంగా చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ పాఠశాని మాట్లాడుతూ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిన గురించి పలుమార్లు ఢిల్లీలోని తోటి ఎంపీలు శ్రీ స్వామివారు హిందూధర్మం గురించి పోరాటం చేస్తున్న కృషి చెప్పగా విన్నానని, అందుకని శ్రీ స్వామివారిని దర్శించుకుందామని ఢిల్లీ నుంచి నేరుగా శ్రీ స్వామి వారి పీఠంనకు వచ్చి దర్శించుకుని ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందంగా వుందని తెలిపారు.

పూజ్య స్వామిజీ మాట్లాడుతూ ప్రసన్నకుమార్ పాఠశాని ఒరిస్సా రాష్ట్రం, భువనేశ్వర్ నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఐదుసార్లు ఎంపీగా గెలవడం ఎంతో గొప్ప విషయమని, పలుమార్లు మళ్ళీ గెలిచి ప్రజలకు, సేవ చేసే శక్తి సామర్థ్యాలు కలిగించాలని శ్రీ శారదాచంద్రమౌళేశ్వరుల అనుగ్రహం ఉండాలని శ్రీస్వామి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు సినీనటి రమ్యశ్రీ పాల్గొన్నారు.

## ముస్లింల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

- రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రి ఎ.ఎమ్డి.ఫరూక్ సమీక్షా సమావేశం త్వరలో విశాఖలో
- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : జిల్లాలోని ముస్లింల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం గవర్నరు బంగ్లాలో ముస్లింల ప్రతినిధులతో మంత్రి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వానిరి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మాజీ శాసనసభ్యులు ఎస్.ఏ.రెహమాన్ నేతృత్వంలో ముస్లిం ప్రతినిధులు మంత్రిని కలిసిన వక్ఫ్ బోర్డు స్థలాలు, ఇళ్ల స్థలాలు, స్మశానవాటిక స్థలాలు, మసీలు స్థలాల ఆక్రమణ, షాదీఖానాలు, మసీదుల ఆధునీకరణ, ఉర్దూ టీచర్ల భర్తీ తదితర సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. అందుకే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక మంత్రిని కూడా ప్రభుత్వం నియమించిందన్నారు.

మంత్రి గంటా శ్రీనివాసరావు రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రి ఎ.ఎమ్డి.ఫరూక్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ స్థానికంగా నున్న ముస్లింల సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో విశాఖ రావాలని మంత్రి ఆహ్వానించారు. త్వరలో విశాఖకు వచ్చి ముస్లింల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ముస్లిం ప్రతినిధులు కోరిన విధంగా ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన ముస్లింలు అందరికీ ఉపయోగపడే విధంగా ఒక కల్చరల్ సెంటర్‌ను విశాఖ నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.

## నేడు బాలల క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



విశాఖపట్నం, మనంన్యూస్: పిల్లలలో తొందరగా వ్యాప్తి చెందుతున్న క్యాన్సర్ వ్యాధిపై అవగాహన లోపం ఉందని, వీటిని నివృత్తి చేసేందుకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వుడా చిల్డ్రన్స్ ధియేటర్ తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి డైరక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో బాల్యం ఎన్నో కళలకు, కోరికలకు ప్రారంభప్రామయమనీ అయితే కొంతమంది చిన్నపిల్లలు జన్యుమార్పిడి వలన బాల్యంలోనే క్యాన్సర్ బారిన పడి మొగ్గ దశలోనే ప్రాణాలను విడుస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారికి మెరుగైన వైద్య చికిత్స చేసి నయం చేస్తామన్నారు. దాదాపు 150 మంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారనీ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వుడా వీసీ బసంత్‌కుమార్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌రెడ్డి, పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నేడు సింహాచలం డిపో డయల్ యువర్ డిఎం కార్యక్రమం

సింహాచలం : సింహాచలం ఆర్టీసీ డిపోలో నేడు డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నారు సింహాచలం డిపోకు సంబంధించి ప్రయాణీకులు సామాన్యులు ఎదుర్కొంటున్న మరియు ఇప్పటవరుకు పరిష్కారంకాని సమస్యలకు వేదిక కానుంది. ఈ డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో నేడు డయల్ డిఎం ఫోన్ 9959225592 నంబరుకు డయల్ చేసి అపరిష్కృతుముగా ఉన్న సమస్యలు ప్రయాణీకులు ఎదుర్కొం టున్న సమస్యలని తెలియచేస్తే పరిష్కారం దిశగా ,ర్యలు చేపడతామని సింహాచలం డీపో మేనేజర్ దివ్య తెలియజేశారు.

## ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

- మాజీ మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు
- 41 లక్షల నిధులతో సీసీ రోడ్డు, కాలువ పనులు ప్రారంభం



**సీసీ రోడ్లుకు పనులు ప్రారంభించిన గండి ముత్యాలునాయుడు**

సబ్బవరం : ప్రజా సంక్షేమమే టీడీపీ పార్టీ ధ్యేయమని మండల పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు పేర్కొన్నారు. మండలంలోని అమృతపురం గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు 41 లక్షల నిధులతో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ భవనం నుండి దుర్గాలమ్మ గుడి వరకు 8 లక్షల నిధులు ఎమ్మెల్యే మినరల్ సెస్ మేచింగ్ గ్రాంట్‌తో సీసీ రోడ్డు, అమృతపురం బీసీ కాలనీలో 20 లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి సింగంపల్లి వారి ఇంటి వరకు 6 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు, బీసీ కాలనీ నుండి లగుడు వారి ఇండ్లవరకు 7 లక్షలు పంచాయితీ నిధులతో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. తాగునీటి కోసం మంచినీటి ట్యాంకును అమృతపురం, సూరెడ్డిపాలెం గ్రామాల్లో కుళాయిలు, సీసీ రోడ్లు నిర్మించారన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, ఎన్టీఆర్ గృహ పథకం, కులవృత్తులు వారికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. వడిశల అప్పారావు, పి.గెడ్డయ్య, కండిపల్లి వెంకటరమణ, గండి సత్తిబాబు, గండి సింహాచలం, రొంగలి సత్యం, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.


## 15న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ ఆరవ వార్షికోత్సవం



సబ్బవరం : మండలంలోని ఆరిపాక గ్రామానికి దరి చెరుకు కాటా వద్ద వేంచేసి యున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం ఆరవ వార్షికోత్సవం ఈనెల 15న గురువారం వైభవంగా జరుగునని ఆలయ ధర్మకర్త మళ్ల కోటేశ్వరరావు ఆలయం వద్ద బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించునట్లు తెలియజేశారు. గురువారం ఉదయం 5 గంటల నుండి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడును. కావున గ్రామ ప్రజలు, భక్తులు విచ్చేసి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబాని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కమిటీ ధర్మకర్త మళ్ల కోటేశ్వరరావు, అర్చకులు కొత్తవల్లి నర్సింహమూర్తి కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9573122418, 9652025800.

## ఎడ్యూటెక్ విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు

**రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం : ఈనెల 15 నుండి 17 వరకూ మూడు రోజుల పాటు విశాఖనగరంలో జరుగనున్న ఎడ్యూటెక్ సదస్సుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక గవర్నరు బంగ్లాలో విద్యాశాఖ స్పెషల్ సిఎస్.ఆదిత్యనాధ్ దాస్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ ఉదయలక్ష్మి, సుజాతశర్మ, యునెస్కో ఎంజిఐఇపి ప్రతినిధులతో మంత్రి సమావేశమై సదస్సు నిర్వహణ ఏర్పాట్లుపై చర్చించారు. 15న నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, 17న జరిగే ముగింపు వేడులకు రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్న సందర్భంగా పాటించాల్సిన ప్రోటోకాల్, చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే జిల్లా అధికారులకు ప్రత్యేక విధులు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశామని మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.సృజనతో పాటు విద్య, పర్యాటకశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యం

## - వెనుకబడిన వర్గాలకు బాసటగా ఆధరణ పథకం

## - జిల్లాలో రూ. 250 కోట్లతో లబ్ధిదారులకు రుణాలు - డిప్యూటీ సి.ఎం. చినరాజప్ప



పెద్దాపురం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఆధరణ పథకాన్ని అమలు చేస్తున్నాదని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి హెూంమంత్రి చినరాజప్ప అన్నారు. పేదరికం గెలుపులో భాగంగా పెద్దాపురం డివిజన్‌లో గల నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి ఆధరణ పంపిణీ ఆర్డీవో వసంతరాయుడు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 7 డివిజన్లలో సుమారు. రూ. 280 కోట్ల విలువగల పనిముట్లు లబ్ధిదారులకు అందచేసారు. జగ్గంపేట ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ, ప్రతిపాడు ఎంఎల్ఏ వరుపుల సుబ్బారావు, తుని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణ మాట్లాడారు. లబ్ధిదారులకు పనిముట్లు మంత్రి రాజప్ప, కలెక్టర్ కార్తికేయ మిశ్రాల చేతుల మీదగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. కార్పొరేషన్ ఈడి జ్యోతి, కాకినాడ ఆర్డీవో రాజకుమారి మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, పార్వతి, జడ్పి వి.సి. శివనాగరాజు, ఎంపిపి గుడాల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ముత్యాల వీరబద్రరావు, (రాజబ్బాయి), ఎంపిడిఒ వసంతమాధవి, తహశీల్దార్ బాలసుబ్రమణ్యం, జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారి ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

# సి.ఎం. సభను జయప్రదం చేయండి ..

## - చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం : ఈ నెల 15న చోడవరంలో జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మహాసభను విజయవంతంగా చేయవలసిందిగా స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. ఎస్.రాజు పార్టీ శ్రేణులకు, ప్రజలకు, అభిమా నులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం టి.డి.పి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2,200 కోట్ల రూపాయిలతో తలపెట్టిన సుజల స్రవంతి ప్రాజెక్టును సి.ఎం. శంఖుస్దాపన చేయనున్నట్లు తెలియజేసారు. దీని వలన మన ప్రాంతంలో సుమారు లక్ష ఎకరాలకు, నియోజకవర్గంలో 65 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఉత్తరాంధ్ర కలలు గన్న సుజల స్రవంతితో మరింత సుభిక్షం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోవాడ షుగర్సు మాజీ ఛైర్మను గూనూరు మల్లు నాయుడు, బత్తుల తాతయ్యబాబు, గోకివాడ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతైన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ



విశాఖపట్నం: యారాడ తీరంలో గల్లంతైన మృతదేహాలకు ఈ రోజు కెజిహెచ్‌లో మార్చురీ వద్ద పోస్టుమార్టం జరిగింది. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ కెజీహెచ్‌కు చేరుకుని బంధువులకు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పోలీసు అధికారులతో మాట్లాడి పంచనామా ఏర్పాట్లు త్వరగా జరగాలని కోరారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తనవంతు సహాయసహకారాలు ఉంటయాని చెప్పారు. హెచ్‌బి కాలనీకి చెందిన నక్క గణేష్, దుర్గా కుటుంబాల అంత్యక్రియలలో పాల్గొన్నారు. దుర్గానగర్‌కు చెందిన దేవరవాసు కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దా ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ మొల్ల అప్పారావు, 9వ వార్డు అధ్యక్షుడు అప్పారి గిరిబాబు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సును పునరుద్దరించాలి

కాజులూరు: మండలంలో శీల గ్రామానికి వచ్చివెళ్లే ఆర్‌టిసీ బస్సులను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ గ్రామానికి కాకినాడ డిపో నుండి తాళ్లరేవు మండలం పటవల మీదుగా ఒక ఆర్టీసి బస్సు, కాకినాడ వయా గొల్లపాలెం నుంచి గ్రామం మీదుగా మంజేరుకు ఒక ఆర్టీసి బస్సు రోజుకి రెండుసార్లు వచ్చే వన్నారు. ఇటీవల నష్టాల పేరుతో ఆర్టీసీ ఈ రూట్లను రద్దుచేసిందన్నారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నతాధి కారులు, స్పందించి ఏదో ఒక బస్సు రూటును పునరుద్ధరిం చాలన్నారు.

# ముమ్మరంగా విత్తనాల ధాన్యం సేకరణపనులు

కాజులూరు: విత్తనాల ధాన్యం సేకరణ పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. వరిపొలాల్లో ప్రస్తుతం గింజగట్టిపడే దశలో ఉండగా విత్తన పంట, కోతకు వచ్చింది. పొలాల్లో అవకాశం లేకపోవడంతో కోతకొచ్చిన వరి పంటను రోడ్లపైకి తీసుకొస్తున్నారు. అక్కడ బల్లకట్టు కొడుతున్నారు. ఈ విత్తనాలు సకాలంలో దాళ్ళను నారుమడులు, వేసుకోకపోతే పంట చివరి దశలో ఇబ్బందులు, తలెత్తుతాయనే ఉద్దేశంతో విత్తన సేకరణ పనులను రైతులు వేగవంతం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాలలో రైతులు విత్తనాల సేకరణ వేగవంతంచేస్తున్నారు.

# బీజేపీ పార్లమెంటు ఇన్‌ఛార్జిగా నల్లా



అమలాపురం : భారతీయ జనతా పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంటు ఇన్‌ఛార్జిగా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ నియమితుల య్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారని ఆయన తెలిపారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయడంతో అదనపు బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగానూ, బీజేపీ సివిల్ సప్లయిస్ విభాగ రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటు ఇన్‌ఛార్జిగా తనను నియమించడం పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. నల్లా నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలియజేసారు.

# 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దాపురం: స్థానిక ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీన నుండి 20వ తేదీ వరకు 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పెద్దాపురం గ్రేడ్-1 లైబ్రేరియన్ ఎస్ సాయిసత్యనారాయణ తెలిపారు. 14వ తేదీన జరుగు బాలల దినోత్సవానికి ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ముఖ్య అతిధిగా రానున్నారని జ్యోతిప్రజ్వలన తోట నరశింహం ఎంపి కాకినడ, సభఅధ్యక్షులు నల్లమల్లి వీరెడ్డి, చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ, నెహ్రూ చిత్రపట ఆవిష్కరణ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు హాజరవుతారని లైబ్రెరియన్ సత్యనారాయణ తెలిపారు. 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ ఉద్యమకారుల స్మరణ, 17న పురాతన పుస్తక, నాణాలప్రదర్శన, 18న కవిసమ్మెళనం, 19న మహిళాదినోత్సవం, 20న అక్షరాసత్య దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడునని సత్యనారాయణ తెలిపారు.

# దుర్గంధం నుండి విముక్తి కలిగించండి

## ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నగరంలో ప్రధాన బస్ స్టేషన్ ప్రహారీ గోడను ఆనుకొని రైతు బజార్ ఉంది. బస్ స్టేషన్‌కు నిత్యం వేలాదిమంది ప్రయాణికులు జిల్లా నలుమూల లకు ప్రయాణం చేస్తూ ఉంటారు. ఈక్రమంలో పురుషలు ఈగోడ డ్రైయిన్‌లో బహిరంగ మూత్ర విసర్జన చేయడం అలాగే ఇక్కడే ఏర్పాటు చేసిన మూత్ర విసర్జనశాలలో విసర్జించిన మూత్రం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగాలేక నిల్వ ఉండిపోయి దుర్గంధం వెలువ డుతుంది. దీంతో రైతు మార్కెట్, బస్‌స్టేషన్ తదితర పరిసరాలకు దుర్గంధం వెదజలుతుంది.

రైతు మార్కెట్ వినియోగదారులు, అమ్మంకందారులు, అటుగా వెళ్ళేపాదచారులు ఈ దుర్గంధంతో ముక్కుమూసుకొని వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికుల సౌకర్యార్థం బస్ స్టేషన్ నూతనంగా మల, మూత్ర విసర్జనశాలలు నిర్మించారు. రైతు మార్కెట్ ఎస్టేట్ అధికారులు శ్రీనివాస్, తేజ, రైతులు డిపోమేనేజర్ బాస్కరరావు దృష్టికి తీసుకొవెళ్లారు. దీంతో స్పందించిన మేనేజర్ దుర్గంధం వెదజల్లకుంగడా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యార్థం సామర్లకోట, ఏలేశ్వరం బస్సులు బయలుదేరే ఫ్లాట్ ఫాంలో త్రాగునీరు కుళాయి ఏర్పాటు చేసారు.

# ప్రతీ నిరుపేద కుటుంబం చంద్రన్న బీమా తీసుకోవాలి

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: ప్రతీ నిరుపేద కుటుంబం చంద్రన్న బీమా తప్పక తీసుకోవాలని కష్టకాలం లో అది మిమ్మల్ని ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. విశాఖ దక్షిణం 15వ వార్డు దొండపర్తి, కుమ్మరివీధిలో ఇటీవల స్వర్గస్థులయిన చిట్టిబోయిన కృష్ణవేణి తండ్రి గంగరాజుకు ఈ బీమా రూ. 2 లక్షలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రన్నబీమా పట్ల ఎవ్వరూ నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కేవలం రూ. 15లతో మీ కుటుంబాన్ని ఆపదలో ఆదుకుంటుందని వివరించారు. మంగళవారం పరదేశమ్మ గుడి వద్ద జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**నిరుపేదల వివాహానికి చంద్రన్న పెళ్లికానుక భరోసా**

నిరుపేదల వివాహానికి చంద్రన్న పెళ్ళికానుక భరోసా అని అయన అన్నారు. ఈ సందర్భంగా విశాఖ దక్షిణం 31వ వార్డు టిఎస్ఎన్ కాలనీకి చెందిన చావలి లావణ్య అనే నిరుపేద యువతి వివాహానికి చంద్రన్న పెళ్లికానుక ద్వారా రూ. 30 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, వీరారావు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూనియన్ బ్యాంకు శతాబ్ది వేడుకలు ...



చోడవరం : యూనియన్ బ్యాంకు శతాబ్ది వేడుకలు మంగళవారం చోడవరం శాఖ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విజయకుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ బ్యాంకు, లక్కవరం శాఖ ఆధ్వర్యంలో సుమారు 75 కోట్ల రుణాలు మంజూరు చేసామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వినియోగదారులతో వారు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన చోడవరం ఫారెష్టు రేంజర్ రామ నరేష్ మాట్లాడుతూ బ్యాంకు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.డి.ఒ జి.వి.చిట్టిరాజు లక్కవరం శాఖ మేనేజర్ రమణ, ప్రముఖ న్యాయవాది కందర్ప రమేష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయి ఆధ్వర్యంలో

## బాలల నాటకోత్సవాలు అభినందన సత్కారాలు



విశాఖపట్నం: 2010 సంవత్సరంలో ప్రారం భమైన రంగసాయి నాటక సంఘం నిరంతరం నాటకరంగానికి ఎనలేని సేవచేస్తూ రంగస్థల కళలను, కళాకారులను ప్రోత్సహిస్తూ వస్తుంది. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్ట నుంది. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల కోవి ధులురావూజీ జయంతిని పురస్కరించుకుని ప్రముఖనటుడు, కవి, నాటకరచయిత, వాఖ్యత డాక్టర్ కె.జి. వేణుకు రావూజీ రంగస్థల పురస్కారం అందచేయబడుతుంది. పాడుతాతీ యగా విజేతలుగా గాన గంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం అభిమానం పొందిన విశాఖ చిన్నారులు డి. ధీరజ్ మరియు ఆర్. అయ్యన్ ప్రణతిలకు అభినందన సత్కారం ఏర్పాటు చేయడమైనది. ఈ వినూత్న కార్యక్రమానికి విశాఖప్రజలు, నాటక అభిమానులు, బాలబాలికలు హాజరుకావసింది కోరుతున్నారు.

# చంద్రబాబు కాదు... చందా బాబు : నల్లా

## మైనార్టీలకు మంత్రి పదవి ఆరు నెలలకేనా..?

అమలాపురం: ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మైనార్టీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ ఆరోపించారు. నాలుగున్నరేళ్లుగా మైనార్టీలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదని చంద్రబాబుని ఆయన ప్రశ్నించారు. ముచ్చటగా మూడు నెలల కోసం మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వడం చూస్తే ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని అన్నారు. చంద్రబాబు, ముస్లింలను ద్వితీయ శ్రేణి వర్గాలుగా గుర్తిస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి ప్రస్తుత మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఫరూక్, మండలి చైర్మన్‌గా ఇచ్చిన షరీఫ్, చాంద్ బాషాలు గత నాలుగున్నరేళ్లుగా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని, అప్పుడు వీరికి కేబినెట్‌లో స్థానం కల్పించడానికి ఏ పరిస్థితులు అడ్డువచ్చాయని, దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే చర్యలు ఇవి కావా అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తా నంటూ చంద్రబాబు ఇతర పార్టీల వద్దకు వెళుతున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు తాను చెప్పే అబద్ధాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. అబద్ధాలతో అందలం ఎక్కిన బాబు అరాచకాలు కూడా అంతర్జాతీయ స్థాయికి పాకాయన్నారు. అధికారం కోసం బాబు బరితెగిస్తారని, ఆయనకు కావాల్సింది అధికారం తప్ప ప్రజల బాగోగులు కాదని విమర్శించారు. నాడు కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోసిన బాబు నేడు ఆయన స్వార్థం కోసం అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టు కుంటున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో చంద్రబాబు రాహుల్‌ను కౌగిలించుకున్నట్లు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కౌగిలించుకోవడానికి సిద్ధంగా లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్‌టిఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆనాడు వైశ్రాయ్ హెూటల్ వద్ద ఎన్‌టిఆర్‌పై చెప్పులతో దాడి చేయించి వెన్నుపోటు పొడిచి అధికారాన్ని చేజిక్కించుకున్న చంద్రబాబు ఆయన తీరని ద్రోహం చేసారన్నారు. నేడు మళ్లీ తెలుగుదేశం పార్టీ సిద్దాంతాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఆయన ఆత్మ క్షోభించే విధంగా వ్యవహరిస్తున్న చంద్రబాబునాయుడును తెలుగు తమ్ముళ్లు పార్టీ నుంచి బహిష్కరించి ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులకే పార్టీ బాధ్యతలు అప్పచెప్పాలని అన్నారు. జన్మభూమి కమిటీలు, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల చేతిలో అధికారులు కీలుబొమ్మల్లాగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు కాదు... చందా బాబు అని ఎద్దేవా చేసారు.

# రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు



రావులపాలెం :రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు అందరకు అందేలా అవిశ్రాంతం కృషి చేస్తూ అందరివడుగా పేరు ప్రఖ్యాతలు చూరగొన్న నాయకులు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధి దేవరపల్లిలో పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు హాజరయ్యారు. ముందుగా పార్టీ పథాకాన్ని ఆవిష్కరించి గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమం ప్రారంభించారు. గ్రామం లో ఇంటంటికి తిరుగుతూ కరపత్రాలు అందజేసి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసారు. గ్రామంలో ఎరికి ఏ కష్టం వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకొస్తే తక్షణ పరిష్కారం అందిస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సిసి రోడ్లు, డ్రైన్లు వంతెనల నిర్మాణాలు, వివిధ కార్పోరేషన్లతో యువతకు ఋణ సదుపాయాలు, చంద్రన్న పెళ్ళి కానుక, ఆదరణ పథకంతో చేతి వృత్తుల వార్కి చేయూత, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుకే సాధ్యమని, రానున్న రోజుల్లో టిడిపి పార్టీని ఆదరించవలసిన అవశ్యకత మనందరిపై ఉందని బండారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు, మండల ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, ఆత్మా కమిటీ చైర్మన్ జక్కంపూడి వెంకట స్వామి, కేతా శ్రీనివాస్, వైవి, నామాల నాగేశ్వరరావు, ఏఎమ్‌సి డైరెక్టర్ కోనాల వెంకట్రావు, నాయకులు పల్లికొండ సుధీర్, మాసాబత్తుల ఆనందరావు, సిద్దిరెడ్డి శ్రీనివాస్, పెచ్చెట్టి చిన్నారావు, గాడి క్రిష్టాఫర్, ఆనే మునలయ్య, కుడిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## విజయ్ సక్సెస్‌ను ఆస్వాదిస్తాను!




విజయ్ దేవరకొండ నటనలో ఒరిజినాలిటీ ఉంటుంది. అదే జనాలకు బాగా నచ్చింది. మా సమకాలీనులంతా ఒకే మూసకే పరిమితమైపోయాం. విజయ్ మాత్రం అలా కాదు. అతను ఎవరి అండ లేకుండా సొంతంగా ఎదిగాడు. తనని తాను చెక్కుకున్న శిల్పం విజయ్ దేవరకొండ అని అన్నారు అల్లు అర్జున్. విజయ్ దేవరకొండ, ప్రియాంక జవాల్కర్ జంటగా నటిస్తున్న చిత్రం టాక్సీవాలా. రాహుల్ సంక్రిత్యాన్ దర్శకుడు. యూవీ క్రియేషన్స్, జీఏ2 పతాకాలపై ఎస్‌కేయన్ నిర్మించారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. అల్లు అర్జున్ మాట్లాడుతూ ఇష్టమైన వాళ్ల కోసం ఏ పనిచేసినా ఇబ్బంది ఉండదు. విజయ్ కోసమే ఈ వేడుకకు వచ్చాను.

ఎవరైనా ఎదిగితే నాకు చాలా సంతోషంగా అనిపిస్తుంది. మనవాళ్లు మనతో పాటే ఎదగాలి. ఒకే దగ్గర ఆగిపోకూడదు. విజయ్ సెల్ఫ్‌మేడ్ పర్సన్. ప్రతిభ ఉన్నవారి మీద నేనెప్పుడు జోకులు వేయను. ఈ మధ్యకాలంలో విజయ్‌ని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఒక్కసారిగా స్టార్‌డమ్ సంపాదించుకుంటే ప్రతికూల శక్తులు కూడా ఉంటాయి. విజయ్ వాటిని పట్టించుకోవద్దు. నెగెటివ్ శక్తులన్నింటిని అధిగమించి విజయ్ విజయాల్ని సాధిస్తాడనే నమ్మకం ఉంది. విజయ్ సక్సెస్‌ను మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేసేవాళ్లలో నేనొకడిని. సినిమా కోసం పనిచేసే రచయితల్ని మనం గౌరవించుకోవాలి. ఎందుకంటే మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లేది రచయితలే. పైరసీని ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. విజయ్ దేవరకొండ వినూత్నమైన కథల్ని ఎంచుకుంటాడు. కథలో కొత్తదనం ఉంటేనే సినిమాల్ని అంగీకరిస్తాడు. మా సంస్థలో ఎన్నో హిట్స్ వచ్చాయి.

కానీ గీత గోవిందం మరో స్థాయికి తీసుకెళ్లింది. వందకోట్లు వసూలు చేసింది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అల్లు అరవింద్ ఆకాంక్షించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ బన్నీ అన్న నాకు మొదటి నుంచి ఎంతో సపోర్టివ్‌గా ఉంటున్నారు. అర్జున్‌రెడ్డి సినిమా చేసినప్పుడు గీతా ఆర్ట్స్ ఆఫీస్‌కు పిలిచి చాలా సేపు నాతో మాట్లాడారు. ఇప్పుడు ఈ వేడుకకు వచ్చారు. బన్నీ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు. బన్నీలాగా నేను డ్యాన్స్ చేయలేను. అయినా నేను మీకు ఎందుకు నచ్చుతున్నానో తెలియడం లేదు. నేను చేసే సినిమాలు మీకు నచ్చి ఉంటాయి. మనలో ధైర్యం, కష్టపడే తత్వం ఉంటే పైకి రావొచ్చు. పెళ్లిచూపులు తర్వాత గీతా ఆర్ట్స్ వాళ్లు నాకు దారి చూపించారు. ఎలాంటి సినిమాలు చేయాలనే విషయంలో మార్గదర్శనం చేశారు. దర్శకుడు రాహుల్ సంక్రిత్యాన్ నాలుగేళ్లుగా ఈ సినిమా కోసం కష్టపడుతున్నాడు. ఒక సినిమా వెనక ఎంతో మంది శ్రమ, భవిష్యత్తు ఉంటుంది. వాళ్ల పనిని గౌరవించండి.

థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి పైరసీ చేసేవాళ్లు సిగ్గుపడేలా చేయండి అన్నారు. నేను ఈ స్థాయికి రావడానికి కారణం గాడ్‌ఫాదర్ అల్లు అరవింద్‌గారు. ఎక్కడో ఏలూరులో మెగా అభిమానిగా ఉన్న నాలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. ఇక ఈ సినిమా విషయానికొస్తే సూపర్‌నేచురల్ హైఫై థ్రిల్లర్ ఇది. ఈ పాయింట్‌తో ఇప్పటివరకు ఎవరూ సినిమా తీయలేదు. వరుసగా మూడు విజయాలతో విజయ్‌దేవరకొండ ఇండస్ట్రీని షేక్ చేశాడు. ఈ సినిమా లీక్ అయినా మేము బాధపడలేదు. సినిమాపై నమ్మకం ఉంది. నవంబర్ 17న మిమ్మల్ని అలరిస్తుంది అని నిర్మాత ఎస్‌కేయన్ తెలిపారు. అల్లు అర్జున్‌కు తాను పెద్ద అభిమానినని, ఈ వేడుకకు ఆయన అతిథిగా విచ్చేయడం ఆనందంగా ఉందని కథానాయిక ప్రియాంక జవాల్కర్ చెప్పింది. ఈ కార్యక్రమంలో దర్శకులు పరశురాం, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నా ఫస్ట్‌క్రష్ కాజల్!



కథా ప్రధానంగా సాగే సినిమా చేయాలని చాలా రోజులుగా ఎదురుచూస్తున్నాను. ఆ ఆలోచనతోనే దాదాపు యాభై కథలు విన్నాను. ఈ సినిమాతో ఆ కోరిక తీరింది. దర్శకుడు శ్రీనివాస్ మామిళ్ల చెప్పిన కథ నన్ను బాగా ఆకట్టుకుంటుంది అని అన్నారు బెల్లంకొండ శ్రీనివాస్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కవచం. వంశధార క్రియేషన్స్ పతాకంపై నవీన్ శొంఠినేని(నాని) నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా శ్రీనివాస్ మామిళ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కాజల్ అగర్వాల్, మెహరీన్ కథానాయికలు. సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర టీజర్‌ను శ్రీనివాస్, కాజల్ అగర్వాల్, మెహరీన్ సంయుక్తంగా విడుదలచేశారు.

ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న చిత్రమిది. అన్ని వర్గాల వారిని అలరించే మంచి సినిమా అవుతుంది. వినూత్నమైన కథ, కథనాలతో సరికొత్త అనుభూతిని పంచుతుంది. దర్శకుడు శ్రీనివాస్‌కు ఇదే తొలి సినిమా అయినా ఎంతో అనుభవజ్ఞుడిలా రూపొందించారు. కాజల్ నా అభిమాన నటి. తెరపై తొలిసారి ఆమెను చూసినప్పుడే ప్రేమలో పడ్డాను. కాజల్‌తో వరుసగా రెండు సినిమాలు చేస్తున్నాను అని తెలిపారు. కాజల్ మాట్లాడుతూ భిన్నమైన కథాంశమిది. రొమాంటిక్ హంగులతో కూడి థ్రిల్‌ను పంచుతుంది. ఈ కథ వినగానే ప్రేమలో పడిపోయా అని చెప్పింది. సినిమాలో ఓ కీలకమైన పాత్రను పోషించానని మెహరీన్ చెప్పింది. కథను, నన్ను నమ్మి బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమా చేశారని, ఆయన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానని, తమన్ బాణీలు, ఛోటా.కె.నాయుడు ఛాయాగ్రహణం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని దర్శకుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తమన్, ఛోటా.కె.నాయుడు, ఛోటా.కె. ప్రసాద్, చిన్నా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్-2కు శ్రీకారం



విలక్షణ కథానాయకుడు కమల్‌హాసన్, దర్శకుడు శంకర్ కలయికలో 1996లో రూపొందిన ఇండియన్(తెలుగులో భారతీయుడు) చిత్రం పలు పురస్కారాలతో పాటు కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సాధించింది. ఈ సినిమాకు సీక్వెల్‌ను తెరకెక్కించబోతున్నట్లు గత ఏడాది శంకర్ ప్రకటించారు. అయితే నిర్మాతలు మారడంతో పాటు చిత్రీకరణ ఆలస్యమవడంతో ఈ సినిమా ప్రారంభంపై సందేహాలు కమ్ముకున్నాయి. ఈ అనుమానాలను పటాపంచలు చేస్తూ ఈ చిత్ర సెట్‌వర్క్‌ను ప్రారంభించినట్లు ఆర్ట్ డైరెక్టర్ ముత్తురామన్ సోమవారం ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. పూజా కార్యక్రమాలతో కూడిన ఓ ఫొటోను జోడించారు. సమకాలీన రాజకీయాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. ఇందులో కమల్‌హాసన్ రాజకీయనాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిసింది. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ డిసెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు సమాచారం. 2020లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా తెరకెక్కిన 2.ఓ చిత్రం ఈ నెల 29న విడుదలకానుంది.

## గులాబీ మార్చివేసింది!



ఒక్క సినిమా చాలు.. తారల కెరీర్‌ను మార్చివేసి వారికి కొత్త ఉత్సాహాన్నివ్వడానికి. పింక్ చిత్రం తాప్సీ కెరీర్‌లో అలాంటి కీలక భూమికను పోషించింది. దక్షిణాదిలో చక్కటి అవకాశాలతో దూసుకుపోతున్న తరుణంలో బాలీవుడ్ బాట పట్టి అక్కడ అదృష్టాన్ని పరీక్షించుకుంది తాప్సీ. పింక్ చిత్రం బాలీవుడ్‌లో ఆమె కెరీర్‌ను మలుపుతిప్పింది. మినాల్ అరోరా పాత్రలో ఆమె అభినయానికి ప్రేక్షకులందరూ ఫిదా అయ్యారు. 2016లో విడుదలైన ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కోర్ట్‌రూమ్ డ్రామాగా విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. దాదాపు వందకోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డును అందుకుంది. తాజాగా ఈ సినిమా గురించి తాప్సీ ట్విట్టర్ ద్వారా స్పందించారు. తొలిసారి పింక్ సినిమా స్క్రిప్ట్ విన్నప్పుడు ఒళ్లు గగుర్పొడిచింది. ఈ సినిమా సంభాషణలు ఇప్పటికీ నాలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. పింక్ వ్యక్తిగతంగా నన్ను బాగా ప్రభావితం చేసింది. సమాజం పట్ల అప్పటి వరకు నాలోని దృక్పథాన్ని మార్చివేసింది. ఈ సినిమాతో నటిగా నేను మరింత పరిణితి సాధించాను. పాత్రల ఎంపికలో ప్రాధాన్యతల్ని మార్చుకున్నాను అని చెప్పింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో వరుస సినిమాలతో బిజీగా ఉంది. తెలుగులో గేమ్ ఓవర్ అనే చిత్రంలో నటిస్తున్నది. అటు బాలీవుడ్ ఇటు టాలీవుడ్‌లో సత్తా చాటుతూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నది తాప్సీ.

## హాలీవుడ్ ప్రమాణాలతో కేజీఎఫ్




కన్నడ చిత్రం కేజీఎఫ్ (కోలార్ గోల్డ్ ఫీల్డ్స్) ఇప్పుడు దక్షిణాది పరిశ్రమలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. యష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని బంగారం మైనింగ్, మాఫియా నేపథ్యంలో పిరియాడిక్ ఫిల్మ్‌గా తెరకెక్కించారు. ఇటీవలే బెంగళూరులో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ నెల 21న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ చిత్రాన్ని హాలీవుడ్ ప్రమాణాలకు ధీటుగా రూపొందించామని చెప్పారు చిత్ర హీరో యష్. కన్నడ చిత్రసీమలోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందించిన ఈ చిత్రం భారతీయ సినిమాను మరోస్థాయికి తీసుకెళుతుందని పేర్కొన్నారు. బాహుబలి చిత్రం అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తా చాటిందని, అదే రీతిన కేజీఎఫ్ కన్నడ పరిశ్రమకు పేరు తెస్తుందని యష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బాహుబలి సిరీస్ భాషా హద్దుల్ని చెరిపివేసి యావత్ భారతీయ ప్రేక్షకుల్ని రంజింపజేసింది. కన్నడ చిత్రసీమలో కూడా ప్రతిభావంతులున్నారు. వాణిజ్యపరంగా వృద్ధి చెందుతున్నది. ఇతర భాషా పరిశ్రమలతో పోటీపడేందుకు సిద్ధమవుతున్నది. హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో కేజీఎఫ్‌చిత్రాన్ని తెరకెక్కించాం అన్నారు. కేజీఎఫ్ చిత్రంపై కన్నడ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, వశిష్ట యన్ సింహ, రమ్యకృష్ణ ప్రధాన పాత్రల్ని పోషించారు.

## రంగును అడ్డుకుంటాం



విజయవాడకు చెందిన లారా అనే రౌడీషీటర్ జీవితం ఆధారంగా రంగు సినిమాను తెరకెక్కించామని దర్శకుడు కార్తికేయ, నిర్మాత పద్మనాభరెడ్డి ఇటీవలే ప్రకటించారని, లారా కుటుంబసభ్యులమైన మమ్మల్ని సంప్రదించకుండా ఈ సినిమా ఎలా తీస్తారని ప్రశ్నించారు విజయవాడ తెలుగు యువతనేత సందీప్. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ అంటే రౌడీ షీటర్లు మాత్రమే ఉంటారనే ధోరణితో సినిమాలు తీయడం సరికాదని అన్నారు. పరిస్థితుల ప్రభావం వల్లనే లారా రౌడీగా మారాడని, వాస్తవాలు తెలుసుకోకుండా అతడి జీవితంపై సినిమా తీయడం సహేతుకం కాదని అగ్రహం వ్యక్తంచేశారు. లారా బంధువు దిలీప్ మాట్లాడుతూ మా కుటుంబాన్ని సంప్రదించకుండా దర్శకనిర్మాతలు ఈ సినిమాను తెరకెక్కించారని అన్నారు. ఈ సినిమాకు తమకు చూపించిన తర్వాతే విడుదలచేయాలని, లేదంటే సినిమాను అడ్డుకుంటామని హెచ్చరించారు.

